జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 12 సంచిక 185 విశాఖపట్నం | ఆదివారం 21 మార్చి 2021 | 8 పేజీలు | వెల : 5.00

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
విలేకరులు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
కొత్తవారికి అవకాశం కల్పించబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944, 8919820678
Sneha

## రాష్ట్రాల హక్కును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీం



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** కేంద్రం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ)ని వ్యతిరేకిస్తూ తీర్మానాలను ఆమోదించే పలు రాష్ట్ర అసెంబ్లీల హక్కును ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పరిష్కరించడం కంటే అధిక సమస్యలను సృష్టించడం ఇష్టం లేదని పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్‌ఏ.బాబ్డే నేతృత్వంలోని ధర్మాసనం మౌఖికంగా పరిశీలించింది. రాజస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌జిఒ సమతా ఆందోళన్ సమితి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సౌమ్య చక్రవర్తిని ఈ అంశంపై మరింత లోతుగా పరిశోధన చేసి సవరించిన పిటిషన్‌తో తిరిగి రావాలని కోరారు. ఇటువంటి విషయాలలో ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీకి తీర్మానం చేసే అధికారం లేదని తెలిపింది. ఈ పిటిషన్‌పై ముందుచూపు ఉండాలని, తనిఖీ చేసి, దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలియజేయాలని ధర్మాసనం పేర్కొంది. పరిష్కరించడం కంటే ఎక్కువ సమస్యలను సృష్టించడం మాకు ఇష్టంలేదని ధర్మాసనం ఎఎస్. బోపన్న, వి. రామసుబ్రమణియన్ అన్నారు. సిఏఏను వ్యతిరేకిస్తూ.. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, రాజస్తాన్‌లు తీర్మానాలను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ తీర్మానాలు రాష్ట్రాలు అంతకు మించి పౌరులలో అశాం తి, అసంతృప్తిని ప్రేరేపించడానికి ఉద్దేశించబడ్డాయని ఎన్‌జిఏ పిటిషన్‌లో పేర్కొంది.

# ఐదేళ్లు ఇవ్వండి.. 70ఏళ్ల వృద్ధి చేస్తాం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**ఖరగ్‌పూర్, ప్రజాపాలన ప్రతినిధి :** పశ్చిమబెంగాల్‌లో ఐదేళ్లు తమకు అవకాశం ఇస్తే.. 70ఏళ్ల అభివృద్ధి చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఖరగ్‌పూర్ ర్యాలీలో పాల్గొన్న మోదీ బెంగాల్ సీఎం మమతపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సభకు వచ్చిన ప్రజల ఉత్సాహాన్ని చూస్తే రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. 'ఈ రోజు భాజపాను ఆశీర్వదించడానికి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సారి బెంగాల్‌లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే విషయాన్ని మీ ఉత్సాహావే చెబుతోంది. బెంగాల్ ఉజ్వల



భవిష్యత్తు కోసం భాజపా ప్రభుత్వం ఎంతో అవసరం. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాటంలో 130 మంది కార్యకర్తలు తమ ప్రాణాల్ని త్యాగం చేశారు. దిలీప్ ఘోష్ లాంటి వ్యక్తి ఇక్కడ మా పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నాడని చెప్పుకోవడానికి నాకు గర్వంగా ఉంది. ఆయన్ను చంపేందుకు ఎన్నో దాడులు జరిగాయి. కానీ ఆయన మాత్రం బెంగాల్ భవిష్యత్తు కోసం శ్రమిస్తూ.. రాష్ట్రంలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు' అని మోదీ తెలిపారు.

**టీఎంసీ క్రూరత్వానికి పాఠశాల**

'బెంగాల్ ప్రజలు ఎంతో నమ్మకంతో దీదీకి అధికారం అప్పగిస్తే.. ఆమె తిరిగి వారికి అవినీతిని ఇచ్చారు. టీఎంసీ పార్టీ క్రూరత్వానికి పాఠశాల వంటిది. ప్రజలను వేధించి, ఇబ్బందులు పెట్టడానికి అదో శిక్షణ కేంద్రం. ప్రజలు దీదీని పదేళ్ల పాలన గురించి లెక్కలు అడిగితే ఆమెకు కోపం వస్తుంది. ఆంఫన్ బాధితుల పరిహారం, రేషన్ దోపిడీ, బొగ్గుకుంభకోణం వేటి గురించి అడిగినా జైల్లో పెడుతోంది. బెంగాల్‌లో సువర్ణరేఖ, కంసవతి నదుల్లో అక్రమ మైనింగ్ ఎవరి ఆధ్వర్యంలో నడుస్తుందో ఇక్కడ చిన్న పిల్లలకు కూడా తెలుసు. మేం అధికారంలోకి వచ్చాక అలాంటి వాటన్నింటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బెంగాల్‌లోని పేదల కోసం గత కొన్నేళ్లుగా 33లక్షల పక్కా గృహాలను కేంద్రం ఆమోదించింది. కానీ ఎక్కడ మోదీ ప్రభుత్వానికి పేరు వస్తుందోనని దీదీ ప్రభుత్వం వాటిని ఇంకా పూర్తి చేయడం లేదు' అని మోదీ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో అభివృద్ధి**

'బెంగాల్ యువతకు కీలకమైన పదేళ్లను దీదీ వ్యర్థం చేశారు. గత రాత్రి వాట్సావ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ 50-55 నిమిషాలు ఆగిపోతేనే అందరూ ఆందోళనకు గురయ్యారు. కానీ బెంగాల్‌లో అభివృద్ధి 50-55ఏళ్లుగా ఆగిపోయింది. కాబట్టి మార్పు కోసం మీలో నెలకొన్న అసహనాన్ని నేను అర్థం చేసుకోగలను. కేంద్రం, రాష్ట్రంలో భాజపా అధికారంలో ఉన్న చోట ప్రభుత్వాలు

మిగతా 2లో..

## కరోనా వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్న బ్రిటన్ ప్రధాని



**లండన్ :** బ్రిటన్ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ శుక్రవారం ఆస్ట్రాజెన్‌కా కరోనా వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్నారు. కరోనాకు చికిత్స పొందిన డౌనింగ్ స్ట్రీట్ నివాసానికి సమీపంలో ఉన్న సెంట్రల్ లండన్‌లోని సెయింట్ థామస్ ఆస్పత్రిలోనే వ్యాక్సిన్ తీసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యాక్సిన్‌తో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని, సురక్షితంగా ఉందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని ప్రజలను కోరారు. ఇది మీకు, మీ కుటుంబానికి ప్రతి ఒక్కరికీ అవసరమని అన్నారు. ఆస్ట్రాజెన్‌కా వ్యాక్సిన్ సమర్థవంతంగా పనిచేస్తుందని యూరప్ శాస్త్రవేత్తలు కూడా పేర్కొన్నారని పునరుద్ఘాటించారు.

## ఏపీ పోలీసుకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులు



**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ జాతీయ సంస్థల నుంచి మూడు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుంది. ఫిక్కీ ఉత్తమ స్టేట్ అవార్డును దక్కించుకున్నట్లు ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ స్మార్ట్ ఇన్నోవేటివ్ పోలిసింగ్ అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఐసీజేఎస్ మూలస్తంభాల అనుసంధాన ప్రతిభకు గాను రాష్ట్రం తొలి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. ప్రజా భద్రతలో ప్రతిభకు గాను గౌతం సవాంగ్ ఉత్తమ డీజీపీగా ఎంపికయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డీజీపీ ఈ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హోంశాఖ మంత్రి సుచరిత ఈ సందర్భంగా డీజీపీని అభినందించారు.

## రాష్ట్రంలో టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛం అందించి సత్కరిస్తున్న దృశ్యం

**గుడివాడలో స్థలం మంజూరుకు కృషి**
**ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోండి**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

**గుడివాడ , ప్రజాపాలన ప్రతినిధి :** రాష్ట్రంలో చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శనివారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని గుడివాడ టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రసూల్ బేగ్ , అధ్యక్షుడు లంకపల్లి లాజర్ , ఉపాధ్యక్షుడు చలపాక సత్యనారాయణ, కార్యదర్శి ఎండీ చానా బాషా, సంయుక్త కార్యదర్శి పడాలి నరసింహారావు, ట్రెజరర్ మొమ్మిలేటి మంగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి సాంబశివరావు , వర్కింగ్ సెక్రటరీ చొప్పల జోషి , కార్యవర్గ సభ్యులు షేక్ రిజ్వాన్, ఎం వెంకటేశ్వరరావు, మహిళా గౌరవాధ్యక్షురాలు చలసాని ఉమారాణి, మహిళా ఉపాధ్యక్షురాలు అగనపర్తి నాగ అన్నపూర్ణ, పిన్నమనేని కవిత తదితరులు కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లంకపల్లి లాజర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామని , ఈ వృత్తిలో అనేక కష్టాలను ఎదుర్కొంటూ వస్తున్నామన్నారు . దీనికి విపరీతంగా పెరిగిన రెడీమేడ్ దుస్తుల విక్రయాలే కారణమన్నారు . ఎప్పటి నుండో చేనేత కార్మికుల మాదిరిగా టైలర్లకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా అర్హులైన టైలర్లకు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని కోరుతూ వస్తున్నామన్నారు . దీని ద్వారా 50 ఏళ్ళకు పెన్షన్ , ఆర్థిక భృతి వంటి సౌకర్యాలను కూడా కల్పించాలని కోరారు . టైలర్ షాపులకు ఏటా రూ .10 వేలు చొప్పున ఆర్థిక భృతిని అందిస్తున్నారని , షాపుల అద్దెలు కట్టలేక ఇళ్ళ దగ్గరే దుస్తులను కుట్టే టైలర్లు , చేతిపని వారిలో కొంత మందికి మాత్రమే ఆర్థిక భృతిని అందించారని , మిగతా అర్హులకు కూడా ఆర్థిక భృతిని అందించాలని కోరారు . అసోసియేషన్ 1974 లో ప్రారంభమై నేటికి సభ్యులందరి సహకారంతో కొనసాగుతోందన్నారు . పేద

మిగతా 2లో..

## వేసవిలో మంచి నీటి సమస్య లేకుండా చూస్తాం

### దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :** నగరంలో డివిజన్ల వారీగా ప్రాధాన్యతలను బట్టి ఆయా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. వేసవిలో మంచి నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గం కార్పోరేటర్లు, మున్సిపల్ అధికారులతో మంత్రి వెల్లంపల్లి సమీక్ష నిర్వహించారు. నగరాభివృద్ధి, ప్రజాసమస్యలపై ప్రణాళికలపై చర్చించారు. మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు ఎల్.అండ్.టీతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. రోడ్ల మరమ్మత్తుల పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..

మిగతా 2లో..

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లి, మండల స్థాయి కమిటీలలో చేరాలని ఆసక్తి ఉన్నవారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంప్రదించగలరు.
రాష్ట్ర కన్వీనర్ డా॥ ప్రత్యూష సుబ్బారావు 9030644440
కోశాధికారి గురజాల శ్రీనివాసరావు 9441503772
కో॥ కన్వీనర్స్ అడ్మినిస్ట్రేషన్
అమిరిశెట్టి రమాదేవి 9494153247 | గుంజి నరసింహా రావు 7995914086 | నమ్మి అప్పారావు 9440137451 | డా॥ తమసం విజయ కుమార్ 6301825948
కో॥ కన్వీనర్స్
వెల్పుల విజయ్‌కుమార్ 8106588099 | అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376 | పి.ఆర్.నాయక్ 6301413464 | బత్తుల రమణయ్య 7013098631 | ఎస్.పి. పుల్లన్న 9398286877
యం. కమలాకర్ రావు 9393921011 | గుడిమల్లం గిరిధర్ 9701424945 | పాట్లూరి దేవి 9394668555 | సాంటి నాగరాజు 9959488555 | యం.డి. సలీమా 9705298059
Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs | కె.ఎల్.ఎస్. అల్‌మెన్ రాజు శూద్ర | చింతపల్లి గురుప్రసాద్
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
అంబేడ్కర్ టీ.వి. డైరెక్టర్స్
డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506 | డా॥ పి. పరమ శివన్ 9440077239 | వేల్పుల జెస్సీదేవి | డా॥ ఎం. వెంకటేశ్వరరావు
పి. పార్వతి | అల్లాడి పున్నారావు | పి.యం. రాజు | అమిరిశెట్టి శ్రీధర్
పి. వెంకటలక్ష్మి | ఎనన్. సంధ్య
జై భీమ్ జై ఫూలే జై భారత్






# రైతులపై అక్రమ కేసులు పెట్టించి రైతులను ఇబ్బంది పెట్టిన చంద్రబాబు

- తిరుపతి ఉప ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి గెలుస్తున్నారు
- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** తిరుపతి ఉప ఎన్నికల్లో ఐదు లక్షల మెజారిటీతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి గురుమూర్తి గెలుస్తారని శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ప్రతిపక్ష పార్టీలు కేవలం రెండో స్థానం కోసం మాత్రమే పోటీ పడాలి అన్నారు .శనివారం గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మూడో వార్డు లో రంగా వీధి, ఐలా బజార్ లలో పర్యటించారు. ఇంటింటికి, గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణమే అధికారులతో చర్చిస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా పని చేస్తుందని అన్నారు. అసైన్డ్ భూముల విషయంలో నోటీసులు తీసుకున్న చంద్రబాబు వెంటనే కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం చూస్తే ఎందుకు చంద్రబాబు భయపడుతున్నాడు. తప్పు చేయకపోతే విచారణ ఎదుర్కొని తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. ఇప్పటికే 14 సార్లు స్టేలు తెచ్చుకున్నారని అన్నారు. ఆరోజు రాజధాని ప్రాంతంలో ఎస్సి ల వద్ద ఉన్న అసైన్డ్ భూములను ప్రభుత్వం లాగేసుకుంటుందని తన మనుషులతో ప్రచారం చేయించి తక్కువ రేటుకి అమ్మించారన్నారు. అవి కొన్న వాళ్లంతా టిడిపి పార్టీ కి చెందిన వారు, చంద్రబాబు అనుచరులే అన్నారు. అనంతరం 41 జి.ఓ తీసుకొచ్చి ప్లాట్లు కేటాయించారన్నారు. అసైన్డ్ భూములు పొందిన వారిలో టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారన్నారు. ఇదంతా ఓ కుట్రలో భాగంగా జరిగిందన్నారు. ఎస్సీలను భయ భ్రాంతులకు గురి చేసి ఆ ప్రాంతంలో నివసించకుండా చేసే విధంగా చేయటంవల్లనే



మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎస్సీలు తరపున సిఐడి వద్ద అట్రాసిటీ కేసు పెట్టడం జరిగిందన్నారు .
చంద్రబాబు నాయుడు.. సిగ్గు శరం ఉంటే, నువ్వు మగాడివైతే, నువ్వు తప్పు చేయలేదనుకుంటే నిర్దోషిత్వాన్ని నిరూపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజధాని ప్రాంతంలో భూములు తగులబెట్టారని వైఎస్ఆర్ పార్టీ వారిపై అక్రమ కేసులు పెట్టి తోక ముడిచారన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదని జి. ఓ. ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు 78% బి సి, ఎస్ సి ,ఎస్టి ,మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని, వారిని ఉన్నత స్థానాలలో కూర్చోబెట్టాలని, ఉన్నత పదవులు కట్టబెట్టాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ,తీసుకునే నిర్ణయాలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయుడు కి నిద్రపట్టని ఇవ్వట్లేదు అన్నారు. యువకులు ,విద్యావంతులను ఎంతోమందిని ఎంపీలను చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కోలుకునే పరిస్థితి లేదన్నారు.

## ఐదేళ్లు ఇవ్వండి.. 70ఏళ్ల వృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

డబుల్ ఇంజిన్ తరహాలో సమర్థంగా పనిచేస్తున్నాయి' అని మోదీ స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే వ్యవసాయ, నీటిపారుదల సహా శీతల గిడ్డంగుల సౌకర్యాలు సైతం అభివృద్ధి చేస్తాం. అంతేకాకుండా రాష్ట్రంలో వైద్య సౌకర్యాలు, గ్రామీణ రహదారులు మెరుగవుతాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. బెంగాల్‌లో మాకు 5 సంవత్సరాలు అవకాశం ఇవ్వండి.. గత 70 ఏళ్లలో పేరుకుపోయిన సమస్యల్ని నిర్మూలిస్తాం. భాజపా డీఎన్ఏలో ఈ గడ్డపై పుట్టిన అశుతోష్ ముఖర్జీ, డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయుల ఆలోచనలు, వారు నేర్పిన సంస్కృతి, విధి విధానాలు ఉన్నాయి' అని మోదీ తెలిపారు.

## రాష్ట్రంలో టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

టైలర్లను అసోసియేషన్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు . అయితే ఇప్పటి వరకు అసోసియేషన్ కు ఎటువంటి కార్యాలయం లేదని , స్థలాన్ని మంజూరు చేయించాలని కోరారు . అర్హులందరికీ ఇళ్ళస్థలాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు . అనంతరం మంత్రితి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడలో టైలర్స్ అసోసియేషన్‌కు స్థలాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు . సభ్యులంతా ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు . టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు . అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామన్నారు . స్థలం లేని వారు సంబంధిత వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని , దీన్ని విచారించి అర్హత ఉంటే 90 రోజుల్లో ఇంటి పట్టాను మంజూరు చేస్తామని మంత్రి కొడాలి నాని తెలిపారు .

## వేసవిలో మంచి నీటి సమస్య లేకుండా చూస్తాం

(మొదటిపేజీ తరువాయి)

"ఈ రోజు పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికైన కార్పోరేటర్లందరూ తొలిసారిగా అధికారులతో సమావేశం అయ్యాం. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి కృషి చేస్తాం. ముఖ్యంగా వేసవిలో మంచినీటి సమస్య లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ.. " శానిటేషన్, తాగు నీటి సమస్య, రోడ్లు వంటి వాటిపై అన్ని అంశాలను వివరించాం. దీనిపై కౌన్సిల్లో కూడా చర్చించి త్వరలోనే అన్ని పనులు ప్రారంభించి, సకాలంలో పూర్తి చేసేలా చూస్తాం" అని అన్నారు.

## కేరళ ఫార్ములాతో యడ్డీకి ఛాన్స్

**బెంగళూర్, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) :** భారతీయ జనతా పార్టీకి మోదీ, షాల హయాంలో ఒక సిద్ధాంతం లేదు. ఒక విధానం లేదన్నది మరోసారి స్పష్టమయింది. అందరికీ ఒక రూల్? తమకు అవసరం ఉంటే మరొక రూల్ అనేలా నిర్ణయాలు ఉంటున్నాయి. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మెట్రో మ్యాన్ శ్రీధరన్ పేరును బీజేపీ అధినాయకత్వం ప్రకటించింది. అయితే దీనిపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. శ్రీధరన్ ఎంపిక తప్పు అంటూ కొందరు బహిరంంగా వ్యాఖ్యానిస్తున్నారు.మెట్రో మ్యాన్ శ్రీధరన్ కు ఎనభై ఏళ్లు. ఆయన మొన్ననే పార్టీలో చేరారు. కేరళ బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యారు. అయితే వయసును బూచిగా చూపి ఎల్.కె. అద్వానీ, మురళీమనోహర్ జోషిలను పక్కన పెట్టిన గడ్డం గ్యాంగ్ ఇప్పుడు మెట్రోమ్యాన్ ను ఎలా అభ్యర్థిగా ప్రకటిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఈ విషయంపై పార్టీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సూటిగా ప్రశ్నించడం విశేషం.అయితే కేరళలో బీజేపీ ఎటూ గెలిచే అవకాశం లేదు. అందుకే ఆయనను అభ్యర్థిగా ప్రకటించామని అంతర్గతంగా నేతలకు అధినాయకత్వం సర్ది చెప్పుకోవచ్చు. కానీ భవిష్యత్ లో ఇదే పార్టీకి ఇబ్బందిగా మారబోతుందంటున్నారు. కేరళలో గెలవక పోవచ్చు. శ్రీధరన్ ఆ వయసులో ముఖ్యమంత్రి కాకపోవచ్చు. కానీ పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్ర నేతలు ఊరుకుంటారా? బలంగా ఉన్న యడ్యూరప్ప అస్సలు ఒప్పుకుంటారా? అంటే లేదననే సమాధానమే విన్పిస్తుంది.

## తమిళుల తెలుగు ఓటు ఎటు

**చెన్నై, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈసారి ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. అయితే ఈసారి తమిళనాడులో తెలుగు ప్రజల ఓట్లు ఎటు అన్న చర్చ ఆసక్తికరంగా జరుగుతుంది. తమిళనాడులోని కొన్ని నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు కీలకంగా మారారు. జయలలిత, కరుణానిధి ఉన్నప్పుడు ఒక సారి జయలలితకు, మరోసారి కరుణానిధికి తెలుగు ప్రజల మద్దతు లభించింది. ఈసారి వారిద్దరు లేకపోవడంతో ఈసారి తెలుగు ప్రజలు ఎవరి పక్షాన వహిస్తారన్నది సందేహంగా మారింది. తమిళనాడులో తెలుగు జనాభా ఎక్కువ. చెన్నైతో పాటు ప్రధానమైన పట్టణాల్లో తెలుగు ప్రజలు ఉన్నారు. దాదాపు ముప్పయి నియజకవర్గాల్లో తెలుగు ప్రజలు ప్రభావం చూపనున్నారు. దీంతో డీఎంకే, అన్నాడీఎంకేలు తెలుగు ప్రజల ఓట్లను రాబట్టుకునేందుకు అన్ని ప్రయత్నాలు ప్రారంభించాయి. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు తమిళనాడులో ఖచ్చితంగా చూపుతాయి. అక్కడ కూడా తెలుగు ప్రజలు తెలుగుదేశం, వైసీపీలుగా చీలిపోయారు. అందుకే డీఎంకే, అన్నాడీఎంకేలు తెలుగు రాష్ట్రంలోని ప్రధాన పార్టీల మద్దతు కోరనున్నాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారానికి డీఎంకే అధినేత స్టాలిన్ హాజరయ్యారు. డీఎంకే అధినేత స్టాలిన్ కుమారుడు ఉదయనిధితో కలసి జగన్ నివాసంలో లంచ్ కూడా చేశారు. ఈ పోస్టర్లను డీఎంకే వినియోగించుకుంటుంది. అలాగే గత ఏడాది ఎన్నికలకు ముందు చంద్రబాబు బీజేపీతో విభేదించి బయటకు వచ్చినప్పుడు స్టాలిన్ ను కలసి చర్చించారు. ఈ ఫొటోలను కూడా డీఎంకే తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న చోట వినియోగించుకుంటుంది. అధికార పార్టీ అన్నాడీఎంకే పార్టీ సయితం తెలుగు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇటీవల ముఖ్యమంత్రి పళనిస్వామి పాల్గొన్న బహిరంగ సభలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భారీ కటౌట్ ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అన్నాడీఎంకే కూటమిలో బీజేపీ ఉండటం, వైఎస్ జగన్ బీజేపీకి పరోక్షంగా మద్దతు ప్రకటిస్తుండటం, చంద్రబాబు సయితం బీజేపీతో సఖ్యత ఉండటంతో తెలుగు ప్రజల్లో అత్యధికులు తమ పక్షాన నిలుస్తారని అన్నాడీఎంకే భావిస్తుంది. మొత్తం మీద తమిళనాడులో అన్ని రాజకీయ పార్టీలు తెలుగు ప్రజల ఓటు బ్యాంకు పైనే దృష్టి పెట్టారు. మరి ఎవరి పక్షాన వారు నిలుస్తారన్నది మాత్రం ఫలితాల తర్వాతనే తెలియనుంది.

## మరో కేంద్ర కమిటీలో సభ్యునిగా.. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

### ఇప్పటికే మూడు కమిటీల్లో సభ్యునిగా ఉండగా.. ఇప్పుడు మరో అరుదైన ఘనత



**గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవయులు మరో అరుదైన ఘనతను సాధించుకున్నారు. పార్లవెంట్‌లో అనర్గళ ప్రసంగాలు, విస్తృత పరిజ్ఞానంతో ఇప్పటికే 3కేంద్ర కమిటీల్లో నియమితులై.. రాణిస్తుండగా శనివారం మరో కేంద్ర కమిటీకి సభ్యునిగా ఎన్నికయ్యారు. లోక్ సభ పబ్లిక్ అండర్ టేకింగ్(పీఎస్‌యూ) 2021-22 కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా మొత్తం 14మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో శ్రీకృష్ణదేవరాయలుకి స్థానం దక్కింది. పీఎస్‌యుల కార్యకలాపాలు, సమర్థతను కమిటీ సమీక్షిస్తుంది. ఇది ఐటీ ఉద్యోగుల, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి సహకార కమిటీ ఇది. పీఎస్‌యు ఉద్యోగులు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీ శ్రీకృష్ణదేవరాలు ఈ సందర్భంగా తెలిపారు.

## మహారాష్ట్రలో ఉద్ధవ్ ధాక్రే.. బ్యాక్ స్టెప్

**ముంబై, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) :** రాజకీయాలు విచిత్రంగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు మరొక రాష్ట్రంలో సహకరించుకోవు. ఇది పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో స్పష్టమవుతుంది. మహారాష్ట్రలో ముఖ్యమంత్రిగా ఉద్ధవ్ థాక్రే ఉన్నారంటే అందుకు కారణం కాంగ్రెస్ సహకరించడమే. అయినా సరే ఉద్ధవ్ థాక్రే మాత్రం కాంగ్రెస్ కంటే తృణమూల్ కాంగ్రెస్ ముద్దయింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికకల్లో శివసేన టీఎంసీకి మద్దతు ప్రకటించడం చర్చనీయాంశంగా మారిందిమహారాష్ట్రలో బీజేపీతో స్నేహం చెడిన తర్వాత హుటాహుటిన ఉద్ధవ్ థాక్రే టెన్ జన పథ్ కు బయలుదేరి వెళ్లారు. కుమారుడితో కలసి సోనియా గాంధీ ఆశీస్సులు తీసుకున్నారు. మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రధాన కారణమనే చెప్పాలి. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ, తమకు తాము పరిమితులు విధించుకోవడం వల్లనే మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం సజావుగా నడుస్తుంది.అయితే పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో శివసేన పోటీ చేయాలని తొలుత భావించింది. ఇందుకోసం ఒక కమిటీని ఉద్ధవ్ థాక్రే నియమించారు. కమిటీ పశ్చిమ బెంగాల్ లో పర్యటించి శివసేనకు అనుకూలమైన నియోజకవర్గాల జాబితాను కూడా ఇచ్చారు. కానీ చివరిక్షణంలో ఉద్ధవ్ థాక్రే మనసు మార్చుకున్నారు. బీజేపీని అధికారంలోకి రానివ్వకూడదని మమతకు ఉద్ధవ్ థాక్రే మద్దతు ప్రకటించారు. పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది. కమ్యునిస్టులతో కలసి కూటమిగా ఏర్పడి బరిలోకి దిగింది. కాంగ్రెస్ దాదాపు 92 స్థానాల్లో పోటీచేస్తుంది. అయితే పశ్చిమ బెంగాల్ లో శరద్ పవార్ పార్టీ ఎన్సీపీ టీఎంసీతో పొత్తు పెట్టుకుంది. శివసేన మద్దతు ప్రకటించడంతో కాంగ్రెస్ ఒంటరి అయింది. కాంగ్రెస్ గెలవడం కష్టం కాబట్టే తాము మమతకు మద్దతు ప్రకటించామని వీరు చెబుతున్నప్పటికీ మహారాష్ట్రలో కాంగ్రెస్ సహకారం లేకపోతే ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం ఎక్కడన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మొత్తం మీద మిత్రులుగా ఉంటేనే పక్క రాష్ట్రంలో శత్రువులుగా మారుతుండటం పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కన్పిస్తుంది.

## కార్యకర్తలకు పదవుల పందేరం

**విజయవాడ, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) :** తెలివి ఒక్కడి సొత్తు కాదు అని వెనకటికి ఒక సామెత ఉండేది. తాను ఇంద్రుడు చంద్రుడు అని అనుకూల మీడియా చేత కీర్తింపచేసుకున్న చంద్రబాబు సైతం జగన్ రాజకీయ మేధస్సును చూసి ఆశ్చర్యపోతున్న పరిస్థితి. తాను ఒక్కడూ సీఎం గా ఉండాలని, అందరూ తన చుట్టూ తిరగాలని బాబు అనుకున్నారు, అందుకే ఆయన కుర్చీకే నేతలు చివరికి ఎసరు పెట్టేశారు. 2019 ఎన్నికల్లో మనస్ఫూర్తిగా పనిచేయక పోవడంతో టీడీపీ ఓటమి పాలు అయిన సంగతి తెలిసిందే. అదే జగన్ అందరికీ పదవులు అంటూ రాజకీయ కార్యకర్తలకు వరసబెట్టి పందేరాలు అందిస్తున్నారు.జగన్ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలలు పదవులు దండీగా ఇస్తున్నారు. ఆ మధ్యన బీసీలకు కులానికో కార్పోరేషన్ అంటూ వందల కొద్దీ పదవులు పంచిన జగన్ ఇపుడు స్థానిక ఎన్నికల్లో సైతం పదవులను ఎక్కువగా ఎలా పంచవచ్చునో అమలు చేసి చూపిస్తున్నారు. సాధారణంగా మునిసిపాలిటీకి ఒక వైఎస్ చైర్మన్ ఉంటారు. అలాగే కార్పొరేషన్ కి ఒక డిప్యూటీ మేయర్ ఉంటారు. కానీ జగన్ మాత్రం వాటిని రెండుగా చేశారు. దీని వల్ల అటు రాజకీయంగా లాభం దక్కుతుంది. ఇటు సామాజికవర్గాలకు కూడా న్యాయం చేసినట్లు అవుతుంది. దీంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఇపుడు లోకల్ బాడీస్ లో ఇద్దరు డిప్యూటీలు అంటూ జగన్ సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టారు. ఇక మేయర్లు, చైర్ పర్సన్ పదవులకు కూడా రెండున్నరేళ్ళ కాలపరిమితిని విధించారు. అంటే అయిదేళ్ళ టెర్మ్ లో ఇద్దరు ఉన్నతమైన కుర్చీలో కూర్చుంటారు అన్న మాట. అదే విధంగా నలుగురు డిప్యూటీలకు చాన్స్ వస్తుంది. ఇలా అన్ని వర్గాలకు, సామాజికపరంగా అవకాశం దక్కుతుంది. మరో వైపు చూస్తే రాష్ట్ర మంత్రి వర్గానికి కూడా జగన్ ఇదే ఫార్ములాను అనుసరించారు. దీని వల్ల ఎక్కువ మందికి పదవులు దక్కడమే కాకుండా అధినాయకుడు కూడా తమ పట్ల అభిమానం చూపించాడన్న ఆలోచన కూడా అటు పార్టీలోని నాయకులకు, ఇటు క్యాడర్ కి కలుగుతుంది. మొత్తం మీద చూస్తూంటే జగన్ తీసుకుంటున్న ఈ నిర్ణయం వల్ల రాజకీయంగా వైసీపీ మరింతగా పటిష్టం అవుతుంది అంటున్నారు.ఇక చంద్రబాబు తన హయాంలో లోకల్ బాడీస్ కి ఎన్నికలు ఒకే ఒకసారి నిర్వహించారు. అది కూడా 1999లో మాత్రమే. 2014 లో చేతిలో అధికారాన్ని పెట్టుకుని కూడా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశారు. ఇక నామినేటెడ్ పదవుల పంపిణీ దగ్గరకు వచ్చేసరికి అనేక కూడికలూ తీసివేతలు వంటివి చూసుకుని చంద్రబాబు ఎప్పటికపుడు జాబితాలను పక్కన పెట్టేసేవారన్నది తెలిసిందే. దాంతో ఆయన హయాంలో క్యాడర్ పదవుల కోసం పడిగాపులు పడి చివరికి 2019 ఎన్నికల వేళ కాడె వదిలేసింది. మరి జగన్ వయసులో రాజకీయ అనుభవంలో చిన్న అయినా ఇలాంటి విషయాల్లో చాలా జాగ్రత్తగానే చర్యలు తీసుకుంటున్నారు. ఎవరైనా ఆయన్ని ఫాలో కావాల్సిందే అంటే అందులో తప్పేముంది అంటున్నారు.







# శ్రీ దత్తా సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో రోటాబ్లెషన్ చికిత్స విజయవంతం

## అరుదైన రోటాబ్లేషన్ శస్త్ర చికిత్స...బైపాస్ రక్త నాళాల పూడికకు విజయవంతంగా స్టైంట్ అమరిక.

**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతి నిధి :** స్థానిక శ్రీ దత్తా సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో రోటాబ్లెషన్(గుండె రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును డ్రిల్లింగ్ పద్ధతి ద్వారా క్లియర్ చేసి స్టంట్ అమార్చుట) శస్త్రచికిత్స ను విజయవంతం గా నిర్వహించినట్లు హాస్పిటల్ ఎం డి .. డా. గార్లపాటి కృష్ణకాంత్ అన్నారు. వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాచవరం మండలం వేమవరం గ్రామానికి చెందిన కొమ్ము గోపాలరావు గుండె నొప్పితో హైదరాబాద్ లో వైద్యులును సంప్రదించగా ప్రధానమైన ధమని పుడుకుపోయిందని చెప్పటం జరిగిందన్నారు. 7 సంవత్సరాల క్రితం బైపాస్ సర్జరీ చేపించుకున్నా ధమని పుడుకు పోవటంతో దత్తా వైద్యశాల ను సంప్రదించటంతో రోటాబ్లెషన్ పద్ధతి ద్వారా చికిత్స చేసి రక్తసరపరా ను పునరుద్ధరణ చేశామన్నారు. ఈ శస్త్ర చికిత్స గుంటూరు జిల్లాలో రెండుసార్లు తమ వైద్యశాల చేయడం సంతోషం అన్నారు. గుంటూరు వైద్య రంగంలో మన పల్నాడు గుంటూరు జిల్లాలో అగ్రగామిగా నిలవడం పట్ల డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలిపారు. సమావేశంలో డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, క్యాత్ లాబ్ టెక్నీషియన్ సత్య కృష్ణ, సాగర్, బాలాజీ, శివపర్వతి తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు ఐసిడిఎస్ పరిధిలో పోషణ పక్వాడా కార్యక్రమం



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** పొన్నూరు ఐసిడిఎస్ పరిధిలో నిమునిపల్లె , ములుకుదురు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది .ఆయా గ్రామాల్లో సూపర్ వైజర్ లు శేషమ్మ ,మల్లీశ్వరి ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పౌష్టికాహారం వల్ల ఉపయోగాలు వివరించారు.గర్భవతులు , బాలింతలు రక్త హీనత ఉంటే తీసుకోవాల్సిన ఆహారం ,జాగ్రత్తలపై అవగాహన



కల్పించారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం గురించి అవగాహన కలిగించారు.

**మునిపల్లెలో.. :** అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు తెలిపారు. ప్రముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముని పల్లె సర్పంచ్ కూచిపూడి స్వరూపారాణి, సూపర్ వైజర్ మల్లేశ్వరి, ఎంఎస్ కే పావని ములుకుదురులో కందుల వెంకట సుబ్బారావు రఘురామయ్య ,సూపర్ వైజర్ జి. శేషమ్మ ,ఎం ఎస్ కే రజిని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం :డాక్టర్ శ్రీనివాస్ నాయక్



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :**ఆయుర్వేదం మానవాళికి ప్రకృతి ప్రసాదించిన వరమని ఈమని ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాస నాయక్ అన్నారు. దుగ్గిరాల మండలం ఈమని గ్రామం సీడీపీఓ కార్యాలయంలో జరిగిన ఆయుర్వేద సంవాద కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి లో దొరికే సహజ సిద్ధమైన పదార్థాలతోనే మానవుడికి కావాల్సిన అన్ని ఔషధాలు ఉన్నాయని పేర్కొన్నారు. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకు ,ప్రసవం తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఆహారం ,వ్యాయామం గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆయుర్వేదం గర్భవతులకు రక్షణ అన్నారు. చిన్నారుల శారీరక మానసిక ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ప్రస్తుత కోవిడ్ టైం లో ఆహార నియమాలు వ్యాయామం ఎలా చేయాలో చెప్పారు. ప్రభుత్వం చెప్పిన విధంగా గోల్డెన్ మిల్క్ ,అశ్వగంధ ,సంస్యమన మతి తీసుకోవాలన్నారు. ఇవి ఏ విధంగా కరోన రాకుండా ఉపయోగపడతాయో తెలిపారు. అనంతరం ప్రశ్నల ద్వారా పలు రకాల సందేహాలకు పరిష్కారం అందించారు. ఇంకా ఏదైనా అవసరం అయితే వైద్యశాలకు రావాలని సూచించారు. అత్యవసరమైన సమయాలలో ఈ క్రింది ఫోను నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. 9441081268 ఈ కార్యక్రమంలో సీడీపీఓ శైలజ ,సూపర్ వైజర్ లు ఎన్. భవాని ,డి.స్వరూప రాణి ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసులులో స్టే తెచ్చుకోవడం చంద్రబాబుకు పరిపాటి : హోమ్ మంత్రి



**పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి :** కేసులు ఎదుర్కొనలేక ప్రతిసారి కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడికి అలవాటుగా మారిందని పేదల భూముల కొనుగోలు విషయంలో అన్యాయం జరిగిందని రాష్ట్ర హోంశాఖ మంత్రి సుచరిత అన్నారు. శనివారం పొన్నూరు పట్టణంలో వైసిపి సీనియర్ నేత షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ యాసిన్, వైసిపి సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్ అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో హోంమంత్రి సుచరిత మాట్లాడారు. పొన్నూరు పట్టణంలో ఈరోజు సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందిన షేక్ కార్పొరేషన్ చైర్మన్ యాసీన్, వైసీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ ల కుటుంబ సభ్యులను హోమ్ మంత్రి సుచరిత ఈరోజు సాయంత్రం పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి సుచరిత మాట్లాడుతూ పేదల భూముల కొనుగోలు విషయంలో అన్యాయం జరిగిందని కోర్టుకు వెళితే విచారించకుండా స్టే ఇవ్వడం చాలా బాధాకరమని హోం మంత్రి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతి విషయంలో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. దివంగత షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ యాసిన్ మృతి చాలా బాధాకరం అని వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసిన షేక్ యాసిన్ కుటుంబానికి తాము పూర్తిగా అండగా ఉంటామని హోంమంత్రి సుచరిత అన్నారు. అలాగే దివంగత డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ సతీమణి డాక్టర్ ఎన్. రూత్ రాణి ని కూడా పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఉత్తమ డిజిపిగా గౌతం సవాంగ్

**అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి :** ఎపి పోలీసు శాఖ వివిధ జాతీయ స్థాయి సంస్థల నుంచి మూడు కీలక అవార్డులను శనివారం అందుకుంది. ఈ మేరకు రాష్ట్ర డిజిపి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. స్మార్ట్ ఇన్నోవేటివ్ పోలీసింగ్‌లో దేశంలోనే అత్యుత్తమ ప్రదర్శన చేసినందుకు రాష్ట్ర పోలీస్ శాఖ ఉత్తమ స్టేట్ అవార్డును దక్కించుకుంది. అవార్డును ఫిక్కీ శనివారం అందజేసింది. పలు విభాగాల్లో సాంకేతిక సంస్కరణలు చేపట్టి పోలీసింగ్, పబ్లిక్ సేఫ్టీలో సమర్థవంతమైన ప్రతిభను కనబర్చిన డిజిపిలలో ఉత్తమ డిజిపిగా గౌతం సవాంగ్ నిలిచారు. ఐసిజెఎస్ (ఇంటర్ – ఓపెరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం)లోని అన్ని మూల స్తంభాలను అనుసంధానించడంలో దేశంలో తొలిస్థానంలో ఎపి పోలీసుశాఖ నిలిచింది. అవార్డులను వర్చువల్ విధానం ద్వారా డిజిపి అందుకున్నారు. ఒకేరోజులో మూడు జాతీయ స్థాయి సంస్థల (స్కోచ్, ఫిక్కీ, ఎన్‌సిఆర్‌బి) నుంచి అవార్డులు అందుకోవడం గర్వకారణంగా ఉందని గౌతం సవాంగ్ పేర్కొన్నారు. ప్రజలతో మరింత మమేకమై ముందుకు సాగుతామన్నారు. ఎపి పోలీసుశాఖ అవార్డులు అందుకున్నందుకు సిఎం వైఎస్ జగన్, హోంమంత్రి సుచరిత అభినందనలు తెలిపారు.

# కౌశల్ 2021 పోటీల్లో కొత్తపేట హైస్కూల్ ప్రతిభ

## – రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** విద్యార్థి విజ్ఞాన్ మంచ్ ,విజ్ఞాన ప్రసార్ మరియు ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్- 2021 పోటీలు, విజయవాడలో కొత్తపేట లో గల పొట్టి శ్రీరాములు&చలువాది మల్లికార్జున రావు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరగగా, వేటపాలెం మండలం కొత్తపేట హైస్కూల్ కి చెందిన శిరిగిరి తనుశ్రీ తృతీయ బహుమతి సాధించింది. 2000 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. కంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ రిజిస్ట్రార్ అరవింద్,సి. రనడే, రాష్ట్ర కో ఆర్డినేటర్. చంద్ర శేఖర్, అప్ కాస్ట్ మెంబర్ సెక్రెటరీ వై. అపర్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుబ్బరాయ శాస్త్రి , రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు ఛైర్మన్ బండి మరియ కుమార్ రెడ్డి ,కైలాష్ రావు ,హేమచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గైడ్ టీచర్ గా ఎస్జీడీ ఖురేషి ,పవని భాను చంద్ర మూర్తి వ్యవహరించారు. 1200 పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లో పాల్గొని ,జిల్లా స్థాయిలో మార్చి 6 న పాల్గొని గెలిచిన 13 జిల్లాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరయ్యారని. కౌశల్ పోటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివె పిల్లలకి ఎనలేని గుర్తింపు లభిస్తుందన్నారు. దేశము లోని శాస్త్ర సాంకేతిక నిపుణులు నడిపే స్వదేశీ ఉద్యమమే విజ్ఞాన భారతి అన్నారు. భారతీయ ప్రజ్ఞ ని అన్ని దేశాలూ గొప్పగా గుర్తిస్తున్నాయని,ఇదే సమయంలో భవిష్యత్తు పై గొప్ప ఆశలతో ముందుకు సాగాలని అన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎన్. ఏకాంబరేశ్వర రావు అభినందించారు.

# రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## అర్బన్ పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ



**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, అటువంటి ఏఎన్ఎం ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ మాధవీలత హెచ్చరించారు . చీరాలమరియమ్మ పేట అర్బన్ పి హెచ్ సి ని ఆకస్మికంగా, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ మాధవిలత,డి.పి.హెచ్.ఓ .సుగుణ లు తనిఖీ చేసి, ఎ.ఎన్ఎం.లు రికార్డులు సరిగా చేయడం లేదని , మరోసారి ఇలా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వైద్య సేవలు సకాలంలో, సక్రమంగా అర్బన్ పి హెచ్ సి పరిధిలో, అందరికీ అందేలా ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# చీరాల డిపోలో సిబ్బంది కుదింపు చర్యలు మానుకోవాలి



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి :** చీరాల డిపోలో సిబ్బంది కుదింపు చర్యలను మానుకోవాలని, యాజమాన్యం సిబ్బందిపై కక్షసాధింపు చర్యలు చేపట్టడం సరికాదని, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అన్నారు. చీరాల డిపోలో సిబ్బంది కుదింపు చర్యలు , సర్వీసులను తగ్గించుట, ఒంగోలు తిరుగు సర్వీసులను ఒంగోలు డిపో కి ఇచ్చే ప్రతిపాదనను నిరసిస్తూ , ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో, చీరాల డిపోలో గేట్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కేవీ రావు అధ్యక్షత వహించగా, ఈ గేట్ మీటింగ్ ను ఉద్దేశించి, గ్యారేజీ సెక్రటరీ మురళి మరియు డిపో సెక్రటరీ ఎస్ ఎలీషా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి రవి, జి సిహెచ్ రోశయ్య , వివి భద్రయ్య, నగేష్ , యానాది , యం. లేవి, ఏ శ్రీనివాసరావు, ఎం పుణ్యవతి, వి భారతి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉక్కు కార్మికుడు శ్రీనివాస్ ఆచూకీపై ఉద్యోగుల్లో ఆందోళన

**విశాఖ, ప్రజాపాలన ప్రతినిధి :** ఉక్కు కార్మికుడు శ్రీనివాస్ ఆచూకీపై ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. కార్మికుడు శ్రీనివాస్ ఉదయం సూసైడ్ నోట్ రాసి అదృశ్యమైయ్యాడు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్‌లో రాసి వుంది. శ్రీనివాస్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు. కాసేపట్లో స్టీల్ ప్లాంట్ తృష్ణా మైదానంలో విశాఖ ఉక్కు కార్మిక గర్జన బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E-mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 21 మార్చి 2021

# రైతు స్వరాజ్య ఉద్యమాల కంకి

2011 ఫిబ్రవరిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్వతంత్ర వేదికగా రైతు స్వరాజ్య వేదిక ఏర్పడింది. వ్యవసాయ రంగానికి కేటాయించే బడ్జెట్ నిధులు పెరగాలని, రైతు సంక్షేమ పథకాలను భూ యాజమానుల దృష్టితో కాకుండా, వాస్తవ సాగు దారుల శ్రేయస్సుకు దోహదం చేసే విధంగా అమలు చేయాలని కోరుతూ పోరాడుతున్నది. ఎన్నికల సమయంలో ప్రకటించే రుణ మాఫీ లాంటి హామీలు వ్యవసాయ కుటుంబాల నిజమైన సంక్షోభాన్ని తొలగించలేవనీ, సంస్థాగత రుణాలు అందించడం పై పాలకులు ఎక్కువ దృష్టి పెట్టాలని కోరుతున్నది. ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలని రైతు స్వరాజ్య వేదిక కోరుకుంటున్నది, అందుకోసం పోరాడుతున్నది.

తెలుగు రాష్ట్రాల గ్రామీణ ప్రజలకు,ఆదివాసీ ప్రాంతాల ప్రజలకు వీరోచిత ఉద్యమాల చరిత్ర ఉంది. రైతు కూలీల, గ్రామీణ పేదల, ఆదివాసీల హక్కుల సాధన ఉద్యమాలలో వేలాది పోరాటకారులు ప్రాణాలు అర్పించారు. మరెంతో మంది జైళ్ల పాలయి నిర్బంధాన్ని భరించారు. ఆస్తులు కోల్పోయారు. ఈ ఉద్యమాలలో నెత్తురోడిన జ్ఞాపకాలతో పాటు, సాధించిన అమూల్య విజయాలూ ఉన్నాయి. వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం, భూమి కోసం, అడవిపై హక్కు కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం, కూలీల పెంపు కోసం సాగించిన ఈ ఉద్యమాల ఫలితంగా మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని చట్టాలు వచ్చాయి. కొన్ని హక్కులు దక్కాయి. 1950లో, 1956లో వచ్చిన కౌలు రైతుల చట్టాలు, 1973 భూ సంస్కరణల (భూ గరిష్ఠ పరిమితి) చట్టం, వ్యవసాయ కూలీలకు కూడా కనీస వేతన చట్టాలు, ఆదివాసీ ప్రాంతాల కోసం రూపొందిన 1/70 చట్టం, పీసా చట్టం ఈ ఉద్యమాల ఫలాలే.

దేశవ్యాప్తంగా గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల ప్రజలు సాగించిన ఉద్యమాలే 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 2013 భూ సేకరణ చట్టం, ఆహార భద్రతా చట్టం తదితర ప్రజానుకూల చట్టాల రూపకల్పనకు దారి వేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం, గ్రామీణ ప్రజల కోసం కొన్ని సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాయంటే ఈ ఉద్యమాలే ప్రధాన కారణం. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనేక రైతు, ఆదివాసీ ఉద్యమాలకు ప్రాణం పోసిన తెలుగు రాష్ట్రాల రైతు ఉద్యమాలు ఇప్పుడు ఎందుకు బలహీన పడ్డాయి? గ్రామీణ, ఆదివాసీ ప్రజలకు సంబంధించి కనీస హక్కులను కూడా సాధించలేని స్థితిలో ఎందుకు ఉన్నాయి? గత 25 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో కనీసం 50 వేల మంది రైతులు, కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నా, 90 శాతం రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకు పోయి ఉన్నా, రైతు సంఘాలు, రైతు ఉద్యమాలు ఎందుకు ఈ పరిణామాలను ఆపలేక పోతున్నాయి? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాలు ఇందుకు ప్రధాన కారణం అయితే, ఆ విధానాల ఫలితంగా గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో వచ్చిన మార్పులను లోతుగా అధ్యయనం చేసి, ప్రజల కోణం నుండీ అర్థం చేసుకోలేని స్థితిలో రాజకీయపార్టీలు, రైతు సంఘాలు ఉండడం కూడా ఇందుకు ముఖ్య కారణమే. దీనికి ప్రధాన కారణం ఆయా రాజకీయపార్టీల నాయకుల వర్గ స్వభావంలో వచ్చిన మార్పులు, ప్రపంచీకరణ సాంస్కృతిక ప్రభావానికి బలంగా గురైన ఆలోచనా ధోరణులు కూడా ఇందుకు ముఖ్య కారణమే. రాజకీయ నాయకత్వపు సైద్ధాంతిక వైఖరుల వైఫల్యం మూలంగా ముందుకు వచ్చిన అస్తిత్వ ఉద్యమాలు, వాటి నాయకత్వం కూడా గ్రామీణ,ఆదివాసీ ప్రాంతాలలో వచ్చిన మార్పులు, అక్కడి ప్రజల నిజమైన సమస్యలపై, పరిష్కారాలపై ఒక స్పష్టమైన అభిప్రాయం కలిగి లేకపోవడం కూడా గ్రామీణ ప్రజల, ఆదివాసీల ఉద్యమాలు బలపడకపోవడానికి మరో కారణం.

తెలుగు రాష్ట్రాలలో ప్రధాన రైతు సంఘాలు అన్నీ ఏదో ఒక రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉన్నవే. అవి స్వతంత్రంగా బలమైన రైతాంగ ఉద్యమ ఎజెండాతో నిర్దిష్ట అధ్యయనం, కార్యాచరణ చేపట్టడంలో విఫలమవుతున్నాయి. పైగా నాయకత్వపు, కార్యకర్తల రోజు వారీ పనితీరులో కూడా గుణాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

అందుకే గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో వచ్చిన మార్పులను ఏ మాత్రం పట్టించుకోకుండా, విధ్వంసకర హరిత విప్లవ నమూనా వ్యవసాయ రంగ స్థితిగతులనే ప్రాతిపదికగా చేసుకుని డిమాండ్లు రూపొందించడం ఇప్పటికీ జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతంలో భూ సంబంధాలలో గణనీయమైన మార్పులు చేసుకుంటున్నా, వ్యవసాయం వృత్తిగా లేని వ్యక్తుల చేతుల్లోకి పెద్ద ఎత్తున భూములు తరలి పోతున్నా, సాగు చేసుకోవడానికి తగినంత భూమిలేని కౌలు రైతుల సంఖ్య లక్షల్లో ఉంటున్నా, వారిని గుర్తించడానికి, వారి వ్యవసాయానికి సహాయం అందించడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తున్నా, ఆదివాసీ ప్రాంతాలలోకి పెద్ద ఎత్తున ఆదివాసీయేతరులు వచ్చి భూములను, వనరులను ఆక్రమిస్తున్నా, పోడు వ్యవసాయం చేసుకునే ఆదివాసీ రైతులకు పట్టాలు రాకపోయినా, ఎటువంటి హక్కులు, సామాజిక భద్రత లేని వ్యవసాయ కూలీల సంఖ్య లక్షల్లో ఉన్నా, వ్యవసాయంలో 80 శాతం పనులు గ్రామీణ మహిళలే చేస్తున్నా, వారిని రైతులుగా గుర్తించడానికి, వారికి భూమిపై హక్కులు కల్పించడానికి, లేదా వారి వ్యవసాయం కోసం మద్దతు అందించడానికి ప్రభుత్వాలు నిరాకరిస్తున్నా ప్రధాన రైతు సంఘాల ఎజెండాలో ఇప్పటికీ ఈ అంశాలు ప్రధాన భాగంగా లేవు.

స్థానిక ప్రజల చేతుల్లో జీవనోపాధి, ఉత్పత్తి వనరుగా ఉండాల్సిన భూమికి, సమగ్ర భూ వినియోగ విధానం లేకపోవడం వల్ల, విచ్చలవిడిగా భూములను వ్యవసాయేతర, రియల్ ఎస్టేట్ అవసరాలకు మళ్లించేయ డం, వాతావరణంలో వస్తున్న మార్పులను, అవి పర్యావరణం పై చూపిస్తున్న ప్రభావాన్ని, వ్యవసాయరంగంలో విష రసాయనాలు సృష్టిస్తున్న విధ్వంసాన్ని, స్థానిక అవసరాలకు ఏ మాత్రం సంబంధం లేకుండా కంపెనీలు, ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న పంటల ప్రణాళికలు రైతులకు కలిగిస్తున్న నష్టాలను నిజానికి రైతు సంఘాలు పట్టించుకోవాలి. వ్యవసాయరంగానికి ప్రభుత్వాలు అందించే మద్దతు వ్యవస్థలన్నీ కేవలం భూమి యజమానుల కేంద్రంగా ఉండడం, భూమిపై, అడవిపై హక్కులు అందని వాస్తవ సాగుదారులకు ఏ సహాయమూ అందకపోవడం గురించి కూడా ప్రధాన రైతు సంఘాలు బలంగా మాట్లాడాలి. అందుకు అనుగుణంగా ఉద్యమాలు చేపట్టాలి. కానీ అలా జరగడం లేదు.

ఈ నేపథ్యంలోనే 2011 ఫిబ్రవరిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్వతంత్ర వేదికగా రైతు స్వరాజ్య వేదిక ఏర్పడింది. వ్యవసాయ కుటుంబాలకు ఆదాయ భద్రత, భూమి, నీరు, అడవులు, ఖనిజాలు, విత్తనాలు లాంటి ప్రకృతి, సహజ వనరులపై స్థానిక ప్రజలకు హక్కులు, పర్యావరణ హితమైన వ్యవసాయ ఉత్పత్తి పద్ధతులకు ప్రోత్సాహం, ప్రజలందరికీ పౌష్టిక, సురక్షిత, వైవిధ్య ఆహారం తగిన స్థాయిలో ఒక హక్కుగా అందడం లక్ష్యంగా రైతు స్వరాజ్య వేదిక పని చేస్తున్నది, ఆవిర్భవించిన నాటి నుంచీ రెండు తెలుగు రాష్ట్రాలలో రైతు ఆత్మహత్యల బాధిత కుటుంబాల సంక్షేమం కోసం నిర్విరామంగా పని చేస్తున్నది. కౌలు రైతులకు న్యాయం జరగాలని కూడా కేంద్రీకరించి పని చేస్తున్నది. జన్యు మార్పిడి పంటలను వ్యతిరేకిస్తూ జరిగిన ఉద్యమాలకు నాయకత్వ పాత్ర పోషించింది. ప్రస్తుతం కొనసాగుతున్న దేశవ్యాప్త రైతు ఉద్యమంలో కూడా క్రియాశీలంగా ఉంది. క్షేత్రస్థాయి ఉద్యమాలు నిర్మిస్తూనే, న్యాయపరంగా కోర్టులలో కూడా పోరాడుతున్నది.

భారత వ్యవసాయరంగంలో కార్పొరేట్ పెత్తనాన్ని ప్రతిఘటిస్తూనే, కార్పొరేట్లకు ప్రత్యామ్నాయంగా స్థానికంగా ఎక్కడికక్కడ రైతు, గ్రామీణ ప్రజల సహకార సంఘాలు నిర్మాణం కావాలని భావిస్తున్న రైతు స్వరాజ్య వేదిక ఆ కృషిలో భాగంగా వివిధ సంస్థలతో కలసి పని చేస్తున్నది. పర్యావరణ హితమైన సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే సంస్థలతో కలసి విస్తృతంగా పని చేస్తున్నది. ఉత్పత్తి వనరుగా భూమి, వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునే గ్రామీణ పేదలకు హక్కుగా అందాలని, వ్యవసాయేతరుల చేతుల్లోకి భూమి వెళ్లకుండా నిషేధిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది. అడవిపై హక్కు ఆదివాసీలదే అని రైతు స్వరాజ్య వేదిక నమ్మి, అందుకు అనుగుణమైన కార్యాచరణ సాగిస్తున్నది.

ప్రభుత్వాలు వ్యవసాయరంగానికి కేటాయించే బడ్జెట్ నిధులు పెరగాలని, అమలు చేసే పథకాలు కేవలం భూమి యాజమానుల దృష్టితో అమలు చేయకుండా, వాస్తవ సాగు దారులను గుర్తించి అమలు చేయాలని బలంగా కోరుతూ పోరాడుతున్నది. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రకటించే రుణ మాఫీ లాంటి హామీలు వ్యవసాయ కుటుంబాల నిజమైన సంక్షోభాన్ని తొలగించలేవనీ, నిజంగా సంక్షోభంలో ఉన్న రైతులకు, ఇతర గ్రామీణ కుటుంబాలకు సంస్థాగత రుణాలు అందించడం పై ఎక్కువ దృష్టి పెట్టి, వారిని ప్రైవేట్ రుణాల ఊబి నుండి బయటకు లాగడానికి, ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలని రైతు స్వరాజ్య వేదిక కోరుకుంటున్నది. అందుకోసం పోరాడుతున్నది. గ్రామీణ, ఆదివాసీ ప్రాంత సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం, అధ్యయన ఫలితాలను ప్రభుత్వం ముందు, ప్రజల ముందు మీడియా ముందు ఉంచడం, గ్రామీణ, ఆదివాసీ ప్రజల సంక్షేమం, హక్కులు, అవసరాలు కేంద్రంగా నిర్దిష్ట డిమాండ్ల రూపకల్పన, రైతు స్వరాజ్య వేదిక లక్ష్యాలకు అనుగుణంగా కలసి వచ్చే సంఘాలతో కలసి పని చేయడంరైతు స్వరాజ్య వేదిక కార్యాచరణకు మార్గదర్శకాలు.

ప్రభుత్వాల నిరంకుశ, నియంత పోకడలను వ్యతిరేకిస్తూ, ప్రజల పౌర, మానవ, ప్రజాస్వామిక హక్కుల కోసం కూడా రైతు స్వరాజ్య వేదిక గొంతు ఎత్తి మాట్లాడుతున్నది. గ్రామీణ ప్రాంతం నుండి నగరాలకు తరలి వచ్చిన అసంఘటిత కార్మికుల హక్కుల కోసం కూడా ఆయా సంఘాలతో కలసి రైతు స్వరాజ్య వేదిక పని చేస్తున్నది. అన్ని రైతు, ప్రజా సంఘాలు, ప్రజానుకూల రాజకీయపార్టీలు గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల ప్రజల కోసం తమ ఎజెండాను విస్తరించుకుని, బలమైన రైతు ఉద్యమ నిర్మాణానికి ముందుకు రావాల్సి ఉంది. మనం కలసి పని చేద్దాం. విజయం సాధిద్దాం.

# ప్రైవేటీకరణపై పోరు కొనసాగాలి

ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు దాదాపు 10 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు, ఆఫీసర్లు సమ్మె చేశారు. ఆ మరుసటి రోజున జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు తమ విధులను బహిష్కరించారు. 18వ తేదీన ఎల్ఐసి ఉద్యోగులు సమ్మె చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తామని కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వరుసగా ఈ సమ్మెలు జరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం లోనే రెండు ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరిస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రకటించారు. నాలుగు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకదాన్ని విక్రయిస్తామని కూడా చెప్పారు. ఎల్ఐసిలో ప్రభుత్వ పెట్టుబడులను ఉపసంహరించేందుకు ఐపిఓ కు కూడా వెళ్ళనున్నారు. దీంతోపాటు బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల వాటాను 74 శాతానికి పెంచనున్నారు. సంబంధిత బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర కూడా లభించింది. పార్లమెంట్‌లో కూడా ప్రవేశపెట్టారు.

ఈ చర్యలతో ఆర్థిక రంగ సరళీకరణలో కీలకమైన మలుపుకు చేరుకున్నాం. 1991లో సరళీకరణ విధానాలు ప్రారంభించినప్పటి నుండి ప్రైవేటువారికి ఆర్థిక రంగ ద్వారాలు తెరవడం ఒక లక్ష్యంగా వుంది. బ్యాంకులు ప్రభుత్వ యాజమాన్యంలో వుండడం నయా ఉదారవాద వ్యవస్థలో ఆమోదయోగ్యం కాదు. 1969లో 14 ప్రైవేటు బ్యాంకులను జాతీయీకరణ చేశారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందేందుకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాలకూ బ్యాంకింగ్ నెట్‌వర్క్ విస్తరించింది. అయితే 1991 నుండి, బ్యాంకింగ్ రంగానికి ద్వారాలు తెరవాలంటూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నుండి ప్రభుత్వాలకు ఒత్తిళ్ళు వస్తూనే వున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వాటాలు ఉపసంహరించడం, ప్రైవేటు బ్యాంకులకు అనుమతించడం, విదేశీ బ్యాంకుల కార్యకలాపాలకు అనుమతించడం వంటి వాటిని ప్రభుత్వాలు మొదలెట్టాయి. యుపిఎ-1, యుపిఎ-2 ప్రభుత్వ హయాంలో ఈ దిశగా సాగిన ప్రతి ఒక్క చర్యకూ బ్యాంకింగ్ యూనియన్లు, కార్మికోద్యమం, వామపక్షాల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది.

కేవలం ఈ ప్రతిఘటనా చర్యల వల్లనే ఆర్థిక రంగం లోకి మొత్తంగా విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తలేదు. 2008లో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తలెత్తినపుడు కూడా పెద్ద అడ్డుగోడలా నిలిచి భారత ఆర్థిక వ్యవస్థను కాపాడింది ఈ ప్రతిఘటనా చర్యలే. యుపిఎ-2 ప్రభుత్వ హయాంలో బీమా రంగంలో కూడా ఇదే క్రమం ప్రారంభమైంది. బీమా రంగంలో 26 శాతం ఎఫ్‌డిఐ ని అనుమతించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే వామపక్షాల తీవ్ర వ్యతిరేకత కారణంగా అమలు కాలేదు. 1999లో వాజ్‌పేయి ప్రభుత్వం ఏర్పడినపుడు 26 శాతం ఎఫ్‌డిఐ నిబంధనలను అమలు పరిచారు. 2015లో మోడీ ప్రభుత్వం దీన్ని 49 శాతానికి పెంచింది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో క్రమంగా పెద్ద మొత్తంలో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) పెరిగిపోతూ వచ్చాయి. 2021లో మొత్తం బ్యాంకుల ఆస్తుల్లో ఎన్‌పిఎ ల వాటానే 13.5 శాతం వుంటుందని భావిస్తున్నారు. యుపిఎ ప్రభుత్వం నాటి నుండి వరుసగా ఏర్పడిన ప్రభుత్వ విధానాల వల్ల బ్యాంకులు ఈ ఎన్‌పిఎ లను భరించాల్సి వస్తోంది. మోడీ ప్రభుత్వ హయాంలో ఇవి మరింత పెరిగాయి. మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడుల పేర...జాతీయ బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వాల్సి వుంటుంది. ఈ రుణాల్లో చాలా వరకు పారు బకాయిలుగా మారతాయి.

2014 నుండి ఇటువంటి పారు బకాయిల్లో రూ. 6.6 లక్షల కోట్లను మోడీ ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. ఇప్పుడు, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల, బ్యాంకులను కొల్లగొట్టిన సదరు కార్పొరేట్ సంస్థలే ఆ బ్యాంకులను స్వాధీనం చేసుకోవడానికి దారితీస్తుంది.

బ్యాంకింగ్, బీమా రంగాలను ప్రైవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం సర్వ శక్తులను ఒడ్డుతోంది. దీనితో పాటు, వివిధ రకాల ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం దగ్గర బృహత్తర ప్రణాళిక ఒకటి వుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణ చర్యలు చేపట్టడమంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలకు నిస్సిగ్గుగా లొంగిపోవడమే.




ఇప్పటి వరకు సామాజిక, ప్రభుత్వ నియంత్రణలో వున్న ప్రజల పొదుపు మొత్తాలు, ప్రభుత్వ వనరులను ఆర్థిక-కార్పొరేట్ సామ్రాజ్యానికి అప్పగించాల్సి వుంటుంది. కార్పొరేట్ సంస్థలు బ్యాంకులను ప్రారంభించేందుకు అనుమతించాలంటూ కొద్ది నెలల క్రితమే, ఆర్‌బిఐ అంతర్గత వర్కింగ్ గ్రూపు సిఫార్సు చేసింది. పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత మూడు దశాబ్దాలుగా బ్యాంకింగ్, బీమా యూనియన్లు సాహసోపేతమైన పోరాటం చేస్తున్నాయి. కేవలం ఈ ప్రతిఘటన కారణంగానే సరళీకరణ విధానాల క్రమం మందగించింది. ఇప్పుడు, ఈ కొత్త చర్యలను అమలు చేసేందుకుగాను పార్లమెంట్‌లో ప్రభుత్వానికి మెజారిటీ వుండడంతో...ఈ యూనియన్లు అతి పెద్ద సవాలును ఎదుర్కొంటున్నాయి.

అందువల్ల, ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా రంగాల ఉద్యోగులు తమ పోరాటాన్ని ఉధృతం చేయడం ఇప్పుడు అవసరం. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ చర్యలను నిరసిస్తూ సాగే విస్తృత పోరాటాలతో వీటిని ముడిపెట్టడం ద్వారా మరింత బలోపేతం చేయాల్సి వుంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసే పోరాటం ప్రజా పోరాటంగా మారాలి. అన్ని లౌకిక, ప్రజాతంత్ర ప్రతిపక్ష పార్టీలు రాజకీయంగా తమ ఎజెండాలో దీన్ని లేవనెత్తాలి. లక్షలాదిమంది బ్యాంక్ ఉద్యోగులు, ఇన్సూరెన్స్ ఉద్యోగులు తమ పోరాటాలను కొనసాగిస్తూనే, ఈ నమ్మకద్రోహానికి గాను బిజెపి తగిన రాజకీయ మూల్యం చెల్లించేలా చూడాల్సి వుంది.

బ్యాంకు, బీమా ఉద్యోగులు, వీరి కుటుంబాల్లో కొద్దిమంది 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేసి వుంటారు. త్వరలో జరగబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కి వ్యతిరేకంగా ఓటు వేసేలా వీరిని, వీరితోపాటు ఇతరులను కూడా సమీకరించాల్సి వుంది. హిందూత్వ-జాతీయవాద శక్తుల తప్పుడు స్వభావాన్ని ఎండగట్టేందుకు సమర్థవంతమైన రీతిలో రాజకీయ ప్రచారాన్ని చేపట్టాల్సి వుంది. అమూల్యమైన జాతి సంపదను, విలువైన దేశ వనరులను అయిన కాడికి అమ్మేస్తే మన జాతీయ సార్వభౌమాధికారం ప్రమాదంలో పడుతుంది. మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై రాజీ పడాల్సి వస్తుంది. ప్రజలను మరింతగా ఆర్థిక దోపిడీకి గురిచేసినట్లవుతుంది. బడా కార్పొరేట్లు, వారి విదేశీ భాగస్వాముల ఇష్టాలకు దేశం తలొగ్గేలా చేస్తూ 'ఆత్మ నిర్భర్ భారత్' గురించి మాట్లాడే ప్రభుత్వమిది.

# నీచంగా మారిన ఉన్నత విద్య

**– డాక్టరు ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక**

గత సంవత్సరం ఆయుర్వేదిక్, బి.హెచ్ ఎం ఎస్, యునాని, నేచురోపతి చేసిన విద్యార్థులు సర్జరీలు చేయవచ్చు అని వివాదాస్పద మిక్స్ పతి తెరదీసిన ఎం సి ఐ. దీని వల్ల ఎం బి బి ఎస్‌హౌ చదివిన విద్యార్థులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనైయ్యారు. అసలు సర్జరీ పాఠ్యాంశంగా లేనిది సర్జరీ ఎలాచేస్తారు ? ఈ నెల మార్చి 3 న విడుదలైన ఏ ఐ సి టి ఈ నిబంధనల ప్రకారం, సాంకేతిక విభాగాలలో ఆన్ లైన్ కోర్సులు ప్రారంభించాలనుకునే సంస్థలకు ఇప్పుడు అనుమతి అవసరం. ఇప్పటి వరకు బి టెక్ కోర్సు కు 138 క్రెడిట్లు ఉంటేహౌచాలు. ఇప్పుడు 40 శాతం క్రెడిట్లు ఆన్లైన్ కోర్సుల ద్వారా చేయాలని నిబంధన పెడితే ఇక మిగిలింది 94 క్రెడిట్లు ఇక 94 క్రెడిట్లలో 40 దాక ప్రాక్టికల్స్ ద్వారా వస్తాయి అవి పోను మిగిలింది 54 క్రెడిట్లు. ఇప్పటికే 1: 20 నిష్పత్తిలో ఉపాధ్యాయులు ఉంటే ఇక 54 క్రెడిట్లకు ఇంతమంది అధ్యాపకులు అవసరము ఉండక పోవచ్చు. దీనివల్ల ఉపాధ్యాయ ఉద్యోగాలు సన్నగిల్లి ఏమాత్రం గుర్తింపు లేని ఆన్లైన్ కోర్సులకుహౌడబ్బు పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. దీని వలన సాంకేతిక విద్య అదఃహౌపాతాళానికిహౌవెళ్లే సమయం ఆసన్నమయింది. ఇప్పటికే ఆన్లైన్ తరగతులహౌవలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు హౌపడుతున్నారు.పీర్ ఇంటరాక్షన్ లేకపోవడం నేర్చుకునే ప్రధాన భాగాలలో ఒకటి, అదే కోర్సుల ద్వారా తోటివారితో సమయాన్ని గడపడం ద్వారా పొందిన అనుభవం. చాలా మంది గ్రూప్ స్టడీస్ ద్వారా చర్చించడం మరియు నేర్చుకోవడం ఇష్టపడతారు. ఇంటర్నెట్ డబ్బు సంపాదించడానికి చూస్తున్న మోసాలతో నిండి ఉంది. చెల్లుబాటు అయ్యే సర్టిఫికేట్ సంపాదించడానికి సరైన గుర్తింపుతో సరైన తరగతుల కోసం వెతకాలి.హౌఇంటర్నెట్ లో అధిక పరధ్యాన.హౌ ఇంటర్నెట్ లో నిర్వహించదగిన ప్రతి ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ కు ఈ ప్రకటన ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ప్రతి వెబ్ సైట్ ఆదాయాన్ని సంపాదించడానికి మీ హౌదృష్టిని మరియు మీ అభిప్రాయాలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ లేకపోవడం -వర్చువల్ ట్యూటరింగ్ నుండి నేర్చుకోవడం ఆచరణాత్మక అనుభవాలను పొందకుండా అనుమతించదు. ఈ సమస్య యొక్క ప్రభావం మీ కోర్సుల స్వభావంపై ఆధారపడి ఉన్నప్పటికీ, వారు ఎంచుకున్న విషయాలపై ఆచరణాత్మక తరగతులు లేకపోవడం వల్ల విద్యార్థికి ఇది తప్పనిసరిగా ప్రతికూలంగా ఉంటుంది. ఇప్పుడు ఇంజినీరింగ్ విద్యలో చేరడానికి ఇంటర్మీడియట్లోహౌ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ అవసరం లేదని, ఇంటర్మీడియట్లో బయాలజీ, అగ్రికల్చర్, ఒకేషనల్, బయోటెక్నాలజీ కోర్సులు చేసిన ఇంజినీరింగ్ చేయవచ్చని మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ నెల 18 న ఇవ్వతల పెట్టిన ఎంసెట్ షెడ్యూల్ మారే అవకాశం ఉంది. గత విద్య సంవత్సరంలో తరగతులు జరగక ఇంత వరకు పరీక్షలు నిర్వహించలేని విశ్వవిద్యాలయాలు, పని దినాలు సరిపోక సిలబస్ కుదించి మార్చి నెలలో జరగాల్సిన పరీక్షలు జూన్ నెలాఖరుకు వాయిదా వేశారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఎదో ఉపద్రవం ముంచుకొచ్చినట్లు రాష్ట్రీయ కామధేను ఆయోగ్ పేరుతో గోమూత్రం, గోవు పంచకం, గోవు యొక్క విశిష్టత మీద దేశంలో అన్ని సాంకేతిక, డిగ్రీ, ఇంటర్మీడియెట్, హైస్కూలు విద్యార్థులకు నాలుగు రకాల పరీక్షలు ఆన్లైన్లో నిర్వహించారు. ఇప్పుడున్న విపత్కర పరిస్థుతులలో ఇది అవసరమా ? ఉత్తమ పౌరసమాజం విద్య ద్వారానే వస్తుందని విశ్వసించే ప్రతి పౌరుడు ఇలాంటి చౌకబారు మరియు విధ్వంసాన్ని అరికట్టాలి.

# ఎమ్మెల్యే కేతిరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండుకు పంపాలి

**కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం**

**గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :** మండలకేంద్రమైన గోనెగండ్ల లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం గా దళితులపై గాని, దళిత ఉద్యోగులపై గాని ఎవరు అసభ్యకరంగా మాట్లాడినా సహించేది లేదని కెవిపిఎస్ మండల కార్యదర్శి బి కరుణాకర్ హెచ్చరించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు పై ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కెవిపిఎస్ మండల కార్యదర్శి,డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు కరుణాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం



జిల్లా ధర్మవరం నియోజక వర్గంలో ఈ కుల అహంకార ఘటనపై స్పందించి ఎమ్మెల్యే కేతిరెడ్డి శాసన సభ్యత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలకు నిరంతరం అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు అందుకుని అవార్డులు పొంది జిల్లా ప్రజలతోనే కాక విద్యావంతులతో సైతం శభాష్ అనిపించుకున్న అనంతపురం జిల్లా ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు కు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుంది అని వెనుకబడిన ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు చైతన్య వంతులు అవుతున్నారని జాతీయస్థాయిలో జిల్లాకు పేరు రావడం కారణం దళిత కలెక్టర్ ఐఏఎస్ గంధం చంద్రుడు గారి సేవలే కీలకమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ స్థాయిలో అవార్డు ఇస్తే అలాంటి వ్యక్తిపై కుల దురాహంకారంతో పనికిమాలిన కలెక్టర్ అని, హనీ ట్రాప్ రాకపోయి ఉంటే సస్పెండ్ అయి ఉండేవాడని బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేస్తున్నటు వంటి కలెక్టర్ గంధం చంద్రుడి పై అసభ్యకరమైన మాటలు మాట్లాడడం చాలా దుర్మార్గం అని, తక్షణమే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కలెక్టర్ గంధం చంద్రుడు కు క్షమాపణ చెప్పాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళలు, ఉద్యమాలు చేపట్టేందుకు దళితులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎన్ నాయకులు, డప్పు కళాకారుల సంఘము అధ్యక్షుడు మారేష్, కార్యదర్శి దేవదాసు,వివిధ గ్రామాల కెవిపిఎస్ సంఘం నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి అష్టోత్తరశత భాగవత పారాయణ, ప్రవచన జ్ఞానయజ్ఞ మహోత్సవం

**విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి** : చరిత్రలో మొట్టమొదటి సారిగా 108 మంది పండితులచే అష్టోత్తరశత (108) భాగవత పారాయణ, శ్రీ మద్భాగవత ప్రవచన జ్ఞానయజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త, లబ్బీపేట శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ శ్రీ మాగంటి సుబ్రహ్మణ్యం చెప్పారు. శనివారం దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన శ్రీ మద్భాగవత పురాణాన్ని లబ్బీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 24 నుంచి 31 వ తేదీ వరకు ఒకే సమయంలో 108 మంది పండితులు పారాయణ చేస్తారని చెప్పారు. ఈ పారాయణ చెయ్యటానికి మన రాష్ట్రంతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, కాశి, మధుర, బృందావనం, ద్వారక తదితర ప్రాంతాల నుంచి పండితులు వస్తున్నట్లు చెప్పారు. ఈనెల 24వ తేదీ ఉదయం గం.8లకు కా ర్య క్ర మా లు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు, తితిదే ఛైర్మన్ శ్రీ వై.వి.సుబ్బారెడ్డి, శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణువర్ధన్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఐ.మురళీధర్మశర్మ ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. విఖ్యాత పండితులు డాక్టర్ మద్దులపల్లి దత్తాత్రేయశాస్త్రి అధ్యక్షతన శ్రీ విష్ణుభట్ల ఆంజనేయ చయనులు, శ్రీ



విష్ణుభట్ల లక్ష్మీనారాయణ ఘనపాఠి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శ్రీ మద్దులపల్లి దత్తాత్రేయశాస్త్రి మాట్లాడుతూ భాగవత పారాయణతో పాటు 24 తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉదయం గం.9 నుంచి 12.30 వరకు, సాయంత్రం గం.3 నుంచి గం.6.30 వరకు శ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ దోర్బల ప్రభాకర శర్మ, శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి, శ్రీ శలాక రఘునాథశర్మ, శ్రీ చింతలపాటి వేంకట కుటుంబ రామశాస్త్రి, చిర్రావూరి శ్రీరామశర్మ, డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ తదితర పండితులు భాగవత ప్రవచనం చేస్తారన్నారు. వీటితో పాటు నిత్యం విష్ణుసహస్ర నామం, భగవద్గీత, నారాయణ అష్టాక్షరి, వాసుదేవ ద్వాదశాక్షరీ మంత్ర జప పారాయణ జరుగుతుందన్నారు. డాక్టర్ కప్పగంతు రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం సాయంత్రం గం.7 నుంచి గం.9ల వరకు ప్రముఖ కళాకారులచే భక్తి సంగీత కార్యక్రమాలు, భజనలు ఉంటాయన్నారు. ఒకే సమయంలో 108 మంది పండితులు భాగవత పారాయన చెయ్యటం అత్యద్భుతమైన విషయమని, విజయవాడ నగర చరిత్రలోనే ఇదొక అపూర్వ ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. 30వ తేదీ సాయంత్రం గం.4.30లకు జరిగే ముగింపు సమావేశంలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సన్నిధానం సుదర్శన శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తి ఉచితమని, ప్రజలందరూ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

## మిర్యాల పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**కారంపూడి, ప్రజాపాలన ప్రతినిధి :** మండలంలోని మిర్యాల గ్రామంలో కొతముక్క (పేకాట) స్థావరం పై కారంపూడి ఎస్ఐ గల్లా. రవికృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం సాయంత్రం పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 11మంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 23,030 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవికృష్ణ తెలిపారు. ఈ మేరకు పోలీసులు నిందితుల పై కేసు నమోదు చేయటం జరిగింది.

## దాతల దాతృత్వాన్ని సద్వినియోగపర్చుకోండి

*-ఐ.వి.యం. అధినేత సురేష్‌కుమార్*



**ఘంటశాల, ప్రజాపాలన ప్రతినిధి :** దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఐ.వి.యం. అధినేత వేములపల్లి సురేష్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన దేవరకోట గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో సర్వం కోల్పోయిన కొడాలి లక్ష్మణరావు కుటుంభానికి 20 కె.జి. బియ్యం, నిత్యావసరావు, దుప్పట్లు, దుస్తులులోపాటు రూ. 10 వేల చెక్కును బాధితులకు స్థానిక యం.పి.డి.ఓ. కె.విసుబ్బారావు, ఎస్సై తలారి రామకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఐ.వి.యం. అధినేత సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ లోటు ఎవ్వరూ కూడా పూడ్చలేనిదనీ, స్వచ్ఛంద సేవా సంస్థలు, యన్.ఆర్.ఐ.లు, రాజకీయ నాయకులు గ్రామప్రముఖులు ఆదుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సోమేశ్వరరావు, ఏ.ఏ.సి.యస్. డైరెక్టర్ కొప్పుల మునీంద్రరరావు, వై.సి.పి. నేతలు మద్దాల వేంకటేశ్వరరావు, చిట్టూరి.రమేష్, కొడాలి రాంబాబుతో పాటు గ్రామప్రముఖులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే అంబటి రాంబాబు



**రాజుపాలెం, ప్రజా పాలన ప్రతినిధి :** దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి మొదటి రోజు తిరుణాల సందర్భంగా ఎమ్మెల్యే అంబటి రాంబాబు ఫ్యామిలీతో స్వామివారి దర్శించుకున్నారు రాజుపాలెం మండల ఏపూర్ శ్రీనివాసరావు కన్వీనర్ దేవాదాయ శాఖ కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య ఎమ్మెల్యే తోపాటు మునిసిపల్ చైర్మన్ చల్లం చర్ల లక్ష్మి తులసి (సాంబశివరావు,,,) వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..


## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మొదటివారం తిరునాళ్ల ఆదాయం రూ. 5,37,576




**గుంటూరు జిల్లా రాజుపాలెం ప్రజా పాలన ప్రతినిధి :** దేవరంపాడు పంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మొదటి వారం తిరుణాల సందర్భంగా భక్తులు సుమారు 15,000 మంది స్వామి వారిని దర్శనం చేసుకున్నట్లు ఆలయం ఈవో సత్యనారాయణ రెడ్డి తెలిపారు మొదటి వారం భక్తుల నుండి వచ్చిన ఆదాయం 537576 రూపాయలు దేవస్థాన కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య కార్యవర్గ సభ్యులు సమక్షంలోనే హుండీ లోనే కానుకలు లెక్కించిన ట్లు ఈవో సత్యనారాయణ రెడ్డి తెలిపారు

# కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉన్నతికి సోపానాలు

- చీరాల ఇంజనీరింగ్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈవో వలివేటి మురళీకృష్ణ
- ఉల్లాసంగా..ఉత్సాహంగా...పాలిటెక్నిక్ ఫ్రెషర్స్‌డే వేడుకలు
- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుయే చీరాల పాలిటెక్నిక్ కాలేజీ లక్ష్యం





**చీరాల(ఒంగోలు), ప్రజాపాలన ప్రతినిధి :** కృషి, పట్టుదల, క్రమశిక్షణ, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు సోపానా లని, చీరాల ఇంజనీరింగ్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈవో వలివేటి మురళీ కృష్ణ అన్నారు.చీరాల పాలిటెక్నిల్ కాలేజీలో, ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల సీఈవో వలివేటి.మురళీకృష్ణ మాట్లాడుతూ, తమ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు అందరూ, ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే లక్ష్యంగా, అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ కళాశాలలో చేరారంటే, ఉన్నత ఉద్యోగం సాధించినట్లేనని, విద్యార్థులు తమ చదువుపట్ల శ్రద్ధచూపుతూ, క్రమశిక్షణ పాటించి, కృషి, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే, కచ్చితంగా, ఉన్నత స్థాయి ఉద్యోగులుగా, తీర్చిదిద్దబడతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.చీరాల గ్రూప్ ఆఫ్ కాలేజీస్ సంయుక్తకార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ర్యాంకు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తెలుసుకోవలసిన, నేర్చుకోవలసిన అంశాలను, కళాశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, వసతులు, ఉద్యోగ కల్పనకు, ఇస్తున్న శిక్షణా కార్యక్రమాల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అన్ని విభాగాల హెచ్.ఓ.డి., లు మాట్లాడి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, పలు సూచనలు, సలహాలు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు, బహుమతులు అందజేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి.అత్యంత ఉల్లాసంగా ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో సీఈసీ ప్రిన్సిపాల్ వి. గంగాధర్, పాలిటెక్నిక్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# నిర్లక్ష్యానికి గురవుతున్న వేమన స్మృతి చిహ్నం

## తెలుగువారికి కొరవడిన చారిత్రక స్పృహ

యస్.యం. బాషా
మానవ హక్కుల వేదిక







మనవాళ్లు "పుట్టి వెధవాయిలోయ్" అని గిరీశంతో గురజాడ ఏ సందర్భానికి పలికించినా, మన ఎ తెలుగువారికి మాత్రం అక్షరాలా అన్ని సందర్భాలలో అతుకుతుంది. ఏ సమాజంలోనైనా ఆ సమాజపు ఔన్నత్యాన్ని, అభివృద్ధిని తెలుసుకోవడానికి ఆ సమాజంలో వచ్చిన సాహిత్యం , కళలు అద్దంలాగా ఉపయోగపడుతాయి. రాజులు అంతరించవచ్చు, పాలకులు కాలగర్భంలో కలిసిపోవచ్చు కానీ, కవులు సృష్టించిన సాహిత్యం, అభివృద్ధి చెందిన కళలు శాశ్వతంగా నిలిచిపోతాయి. సాహిత్యకారులు, కళాకారులు చరిత్రలో నిలిచిపోతారు. అందుకే జాషువా గారు "రాజు మరణించెనొకతార రాలిపోయే, కవియుమరణించెనొక తారనింగికెగిరే" అన్నారు. గడిచిన కాలపు సాహిత్యం , కళలు సమాజపు వారసత్వ చారిత్రక సంపద. ఈ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మొత్తం సమాజానిది. కవులు, కళాకారులు ఏ భాషకు సంబంధించిన వారయి నా, ఏ దేశానికి సంబంధించిన వారయినా గౌరవించుకోవడం నాగరికతకు సంస్కారానికి నిదర్శనం. లండన్ లోని బ్రాంటన్ సమాధుల తోటలో బ్రిటీష్ రచయితలే కాకుండా ఇతర దేశాలకు చెందిన రచయితలు, కళాకారులు, సంఘసేవకుల సమాధులను ప్రభుత్వం సంరక్షి స్తోంది. ప్రతి ఆదివారం ఔత్సాహికు లకోసం సమాదుల పర్యటన ఏర్పా టు చేసి ఆ సమాధులలోని వ్యక్తుల చరిత్రను వివరిస్తారట దీనిని విశాఖకు చెందిన ప్రముఖ పర్యాట కుడు ప్రొ॥ఎ ఆదినారాయణ గారు తన "భూభ్రమణం" పర్యాటక పుస్తకంలో రాశారు.

వేమన సాహిత్యం పట్ల మన వారికి మొదటి నుండి చిన్నచూపే.

1652 – 1730 మధ్యకాలంలో జీవించిన వేమన గొప్ప సాంఘిక విప్లవకారుడు. తెలుగు సాహిత్యంలో ఎ ముగ్గురే గొప్పకవులు అని శ్రీశ్రీ అంటారు. ఒకరు తిక్కన, రెండవది వేమన మూడవది గురజాడ. వేమన స్వతహాగా ఎ ఆశుకవి. ఆయన పధ్యాలు ఆయన నాటినుంచి శిష్యులు లేదా అభిమానుల చెవులు, హృదయాల్లోకి ప్రవహించి తదుపరి తాటాకులలో అక్షర బద్దమైనాయని చెబుతారు. ఆనాటి సమకాలీన సాహిత్యకారులు గానీ, తదుపరి సాహిత్యకారులు గానీ వేమన సాహిత్యాన్ని సాహిత్యంగానే గుర్తించలేదు. తెలుగు భాషకు గర్వంగా చెప్పుకోవాల్సిన సి.పి. బ్రౌన్ (10.11.1798 – 12.12. 1884) తాళపత్రాలలో ఉన్న వేమన సాహిత్యా న్ని కాగితాలమీద ఎ రాయించేంతవరకూ అది అంటరాని సాహిత్యంగానే మిగిలిపోయింది. వేమన సాహిత్యం యొక్క గొప్పతనాన్ని మొట్టమొదటగా గుర్తించినవాడు క్రైస్తవ మత ప్రచారకుడు ఫాదర్ లీగార్. ఈయన అనంతపురము జిల్లాలో తిరుగుతూ వేమన సాహిత్యాన్ని చూసి ముచ్చటపడి పారిలోని కింగ్స్ గ్రంథాలయానికి తరలించాడు. వీటినే ఆచార్య యన్. గోపిగారు పరిశీలించి వేమన సాహిత్యంలో వచ్చిన ప్రక్షిప్తాలను తొలగించి వేమన మూలసాహిత్యాన్నిపరిష్కరించారు. బ్రౌన్ మాటల్లో చెప్పాలంటే గ్రీకు తత్వవేత్త ప్లేటో అభిప్రాయాలకు వేమన సాహిత్యం దగ్గరగా ఉంది. ఇటీవలి కాలంలో తెలుగు సాహిత్యకారులలో వేమన గొప్పదనాన్ని గుర్తించిన వారిలో డా॥ఎ కట్టమంచి రామలింగారెడ్డి గారు, అనంతపురము జిల్లాకే చెందిన గొప్ప పండితుడు రాళ్లపల్లి అనంతక్రిష్ణ శర్మగారు (1893 – 1972) వేమన పద్యాలను పరిష్కరించి ప్రచురించినారు తరువాత నెల్లూరు జిల్లాకు చెందిన బండి గోపాలరెడ్డి కూడా వేమన సాహిత్యం మీద పరిశోధనలు చేశారు. వేమన సాహిత్యాన్ని తన సాహితీలోకంగా మార్చుకున్న ఆచార్య యన్.గోపి గారు తన పుస్తకానికి ముందుమాటలో ఇలా వ్రాసుకున్నారు.

"వేమన ఒక తాత్విక విజ్ఞాన సర్వస్వం. సకల సామాజికానుభవ సారస్వం. వేమన పద్యాలు తెలుగులో ఉండడం వల్ల ఆ తెలుగు మన మాతృభాష అయినందుకు నేనెంతో గర్విస్తున్నాను. రాతిబాటల్లో జాతిరత్నాలు వెదజల్లిన అపురూపమైన మహాకవి వేమన. నీతులనీర నిధులు పొంగించిన సామాజిక ప్రవక్త. సుధీర్ఘ రోగానికి చేదు మందులిచ్చే వైద్యుడిగా, తీరాన్ని గానం చేసే నావికుడిగా వేమన మనకు సాక్షాత్కరిస్తాడు."

వేమన ఎక్కడివాడు?

వేమన తాను రాసుకున్న పద్యంలోనే "ఊరు కొండవీడు, ఉనికి పశ్చిమవీధి ఎ మూగచింతపల్లె మొదటి ఇల్లు, అరసిచూడబయలు ఆడనే శివుండు ఎ విశ్వదాభిరామా వినురవేమా అని చెప్పుకున్నారు. కొండవీడు అంటే శ్రీశైలం కావచ్చునని దిగవల్లి వెంకటశివరావుగారు అభిప్రాయపడినారు. వేమన కర్నూలు జిల్లాకు చెందిన కిష్టపాడు లేదా గుంటూరుకు చెందిన ఇనుకొండ లేదా కడప జిల్లాకు చెందిన చిట్వేలి కావచ్చునని బ్రౌన్ అభిప్రాయపడినారు. చిట్వేలే కావచ్చునని చాలామంది అభిప్రాయం. వాస్తవం ఏమయినప్పటికీ ఆయన జీవసమాధి చెందినది అనంతపురము జిల్లా గాండ్లపెంట మండలంలోని కటారుపల్లెలో దృష్టాంతరంగా ఉంది. ఈ కటారుపల్లె కదిరి నుంచి ఎ రాజంపేట వెళ్ళే జాతీయ రహదారిలో 11 కి.మీ. దూరంలో వుంది. ప్రధాన రహదారి నుండి కటారుపల్లెకి 3 కి.మీ. మట్టి రోడ్డు ఉంది. విచిత్రమేమంటే జిల్లాలో గ్రామ గ్రామానికి మంచి రహదారులు ఉన్నాయి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ గ్రామానికి మాత్రం రహదారి లేదు. దాదాపు 50 సంవత్సారాలకు పూర్వం పూర్తి పసుపు రంగు గుడ్డలు, పేటాధరించి, వేమయ్య పేరుతో ఒక దండం చేతిలో పట్టుకుని గుర్రం మీద సంవత్సరానికి ఒక్కసారి గ్రామాలకు వచ్చేవారు. గ్రామస్థులు వేమయ్యను గౌరవించి కానుకలిచ్చి పంపేవారు. ఇప్పుడా ఆచారం లేదు.

కానీ కటారుపల్లిలో వేమన వారసులు నాలుగు కటుంబాల వారున్నారు. వంతులవారీగా నెలకొక కుటుంబం పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంజినేయరెడ్డి గారి హాయాములో వేమన సమాధికి మహర్దశ.

ఇటీవలి కాలం వరకూ రాతిబండలతో ఏర్పాటు చేసిన చిన్న గుడిలాంటి దానిలో వేమన సమాధి వుండేది. 2006లో సి. ఆంజనేయరెడ్డి %ఖూూ% గారు రాష్ట్ర పర్యాటక శాఖ అధిపతిగా వచ్చిన తరువాత వేమన సమాధితో పాటు చుట్టుపట్ల భవనాలు కట్టించారు. అతిథి భవనాలు, భోజనశాలను నిర్మించారు. చిన్న గుట్టమీద వేమన ధ్యాన మందిరాన్ని ఒక ఆర్చ్ ను ఏర్పాటు చేశారు. ఆంజినేయరెడ్డి గారు బౌద్ధ విజ్ఞానంలో గొప్ప తాత్విక జ్ఞాని. కనుకనే వేమన సమాధి చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి అభివృద్ధి పర్చారు. వేమన పద్యాలను గోడలమీద సుందరంగా చెక్కించారు. వసతులు ఏర్పడడంతో పలు ప్రదేశాల నుండి యాంత్రికులు దర్శించుకోసాగారు. రాష్ట్ర పర్యాటక శాఖ నిర్లక్ష్యంతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనంతో నిర్మించిన భవనాలు ఆలనాపాలనా లేక ఇప్పుడు సిధిలావస్థకు చేరుకున్నాయి.

ప్రాంగణమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. వసతి గృహాల తలుపులు, ప్రధాన గేటు తలుపులు విరిగిపోయినాయి. మేము అక్కడ ఉండగానే (

ఫిబ్రవరి 2021) కర్నాటక రాష్ట్రం నుండి వచ్చిన యాత్రికులు తాగడానికి మంచినీటి వసతికూడా లేకపోవడంతో నైరాశ్యంతో వెనుదిరిగారు.

పర్యాటక శాఖ వారి బాధ్యతా రాహిత్యం .


వాస్తవానికి వేమన స్మృతి చుట్టూ ఉన్న భవన సముదాయమంతా రాష్ట్ర పర్యాటక శాఖవారి ఆధీనంలో వుంది. కాపలాగా కనీసం ఒక్క మనిషిని కూడా నియమించలేదు. అధికారులు ఎవరూ దానిని చూసిన పాపాన కూడా ఎ పోలేదు. అనంతపురములో ఉన్న పర్యాటక శాఖాధికారిని ఫోనులో సంప్రదించగా, గత రెండు సంవత్సరాల నుంచి వాటి నిర్వహణ కొరకు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదని, ఇప్పుడు ఒక వ్యక్తి టెండరు ఎ దక్కించుకున్నారని, ప్రభుత్వానికి డబ్బు చెల్లించి వాటి బాగోగులు అన్నీ కంట్రాక్టరే చూసుకుంటాడని సమాధానమిచ్చారు. ఇదే సందర్భంలో వేమన సమాధి వద్ద పూజారిని కదిలించగా ఆయన చెప్పిన సమాధానం. 2006లో వై.యస్. రాజశేఖర రెడ్డిగారు మూడు కోట్లు మంజూరు చేశారు. 1.80 కోట్లు నిర్మణాలకు ఖర్చు పెట్టారు. ఇంకా 1.20 కోటి ఏ.పి. టూరిజం వారి వద్ద మిగులు ఉండిపోయింది. 1480 నుండి వారసత్వ కుటుంబాలు స్వంత ఖర్చులతో దీపారాధన చేసుకుంటూవస్తున్నాము. మాన్యాలు లేవు. ఇతరత్రా ఆదాయాలు లేవు. ప్రస్థుతం మేము 6వ తరం వారము. ఎక్కడో మరుగునపడిన పద్యాలను బ్రిటీష్ బ్రౌన్ దొరబయటికి తీసి ప్రపంచానికి

తెలియపర్చినాడు. ఆపాటిది కూడా మన నాయకులు చేయడం లేదు. గ్రామానికి రోడ్డు గానీ, గ్రామం అభివృద్ధి గానీ పట్టించుకున్న నాయకుడు లేడు. అధికారులు కూడా లేరు. మా కళ్ళేదుటే పడిపోతుంటే బాధ కలుగుతోందని వేమారెడ్డి తన ఆవేదనను వెలిబుచ్చారు.

సాహిత్యకారులు, ప్రభుత్వం, రాజకీయ నాయకులు,

జిల్లా అధికారులు ఇకనైనా మేల్కొని ప్రపంచ స్థాయికి చెందిన వేమన స్మృతి చిహ్నాన్ని పునరుద్ధరించాలి. తెలుగువారి గర్వకారణమైన వేమనను గౌరవించుకోవాలి. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో వేమన పద్యాలు ఉంచడంతోపాటుగా విద్యార్థులకు గొప్ప సాహితీమూర్తుల స్మృతి చిహ్నాలను పరిచయం చేయాలి.







# వార్నింగ్‌తోనే ఫలితాలు మారాయా?

**విజయవాడ, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) :** ఎన్నికల్లో జయాపజయాలు అన్నవి అత్యంత సహజం. ఆ సంగతి దశాబ్దానికి పైగా విశేష అనుభవం ఉన్న జగన్ కి తెలియనిది కాదు అని ఎవరూ అనుకోరు. పైగా జగన్ తన రాజకీయ ప్రస్థానాన్ని భారీ ఓటమితోనే కొనసాగించారు. 2014 ఎన్నికల్లో ఆయన ముఖ్యమంత్రి కాకుండా పోవడం అన్నది ఎవరూ జీర్ణించుకోలేని విషయమే. మరి అదే డిప్రెషన్ లో జగన్ ఉంటే 2019లో పార్టీని విజయపథంలో నడిపించగలిగేవారా. అందువల్ల లోకల్ బాడీ ఎన్నికల్లో తేడా పాడా వచ్చినా జగన్ అటు ప్రభుత్వంలో, పార్టీలో మార్పు చేర్పులు చేసుకుంటారు అని అంటున్నారు. ఇక పోతే జగన్ అసెంబ్లీని రద్దు చేస్తారు అంటూ తరచూ టీడీపీ అనుకూల మీడియా కథనాలు వండి వారుస్తోంది. ఆ మధ్యన పంచాయతీ ఎన్నికలు జరిపించాలి అని సుప్రీం కోర్టు ఆదేశం రావడంతో నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఉండగా ఎన్నికలు జరపను అని పట్టుపట్టిన జగన్ నేరుగా అసెంబ్లీ రద్దు వైపు మొగ్గు చూపారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. అక్కడికీ ఆయన జగన్ ఆఫీస్ లో ఎక్కడో ఉండి అన్నీ చూసేసినట్లు, పూర్తిగా వినేసినట్లుగా మీడియా ముందు పెద్ద నోరు చేశారు. కానీ జగన్ సన్నిహితులు మాత్రం అలాంటిది ఏదీ లేదని స్పష్టం చేశారు.లోకల్ బాడీస్ లో జగన్ కోరినట్లుగా ఫలితాలు రాకపోతే అసెంబ్లీని రద్దు చేస్తారంటూ ఇపుడు అనుకూల మీడియ మరో కథనం వండింది. అది కూడా విశాఖ వంటి ప్రతిష్టాత్మకమైన మేయర్ సీటు విషయంలోనట. విశాఖను పరిపాలనారాజధానిగా చేసినా కూడా గెలవకపోతే అసెంబ్లీ రద్దు అని జగన్ మంత్రులకు గట్టిగా హెచ్చరికలు జారీ చేసినట్లుగా ఆ మీడియా కథనాన్ని అల్లింది. అసలు ఇది ఎలా ఉంది అంటే బోడి గుండుకూ మోకాలుకూ మధ్య లింక్ పెట్టినట్లుగా అని వైసీపీ నేతలే అంటున్నారు. జగన్ కి ఫుల్ మెజారిటీ ఉంది. పైగా మూడేళ్ళకు పైగా అధికారం ఉంది. పొలిటికల్ గా కన్ఫర్టబుల్ పొజిషన్ కూడా ఉంది. ఇన్ని ఉన్న వేళ ఎవరైనా వదవిని కాలదన్నుకుంటారా. ఇదే చర్చ వైసీపీలో కూడా సాగుతోంది. ఎవరెన్ని చెప్పినా మా తీరు మారదు అని టీడీపీ పెద్దలతో పాటు ఎల్లో మీడియా కూడా పాత

పాటనే పాడుతోంది. జగన్ అసెంబ్లీని రద్దు చేస్తారు. ఈ ప్రభుత్వం అయిదేళ్ళూ ఉండదు, జమిలి ఎన్నికలు వస్తాయి. ఇలా రెండేళ్ల వ్యవధిలో ఎన్నో రాతలు రాసి ఆత్మ తృప్తి పొందుతున్నారు తప్ప అనలేవీా అక్కడ జరగడంలేదు. అర్జంటుగా ఎన్నికలు ఏపీలో వచ్చేయాలి. ఏదోలా హడావుడి చేసి చంద్రబాబు మళ్లీ సీఎం అయిపోవాలి. చూస్తుంటే బాబు కంటే కూడా అనుకూల మీడియాకే అతృత ఎక్కువగా ఉన్నట్లుంది. అయినా వారి ఆశలు తీరే సీన్ మాత్రం ఇప్పటికైతే ఏపీలో లేదనే చెప్పాలి.

అయినా ఇవే రాతలు మరో మూడేళ్ళ పాటు రాస్తానే ఉంటారు. అందులో డౌట్ ఎవరికైనా ఉందా.

# బుద్ధా వెంకన్న ఫైర్ ఎందుకు?



విజయవాడ, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాజకీయం అంతా ఫెయిర్ గా ఉండదు. వెనకనుంచి తొక్కేయడమే. విజయవాడ ఎంపీ కేశినేని నాని విషయంలోనూ ఇప్పుడు అదే జరిగింది. కేశినేని నాని పై టీడీపీ నేతలు మాటల దాడి చేయడం వెనక చంద్రబాబు ఉన్నారన్న అనుమానం కేశినేనికి లేకపోలేదు. ఎందుకంటే తనకు వ్యతిరేకంగా మాట్లాడిన నేతలంతా చంద్రబాబుకు వీర భక్తులు. బోండా ఉమ, నాగుల్ మీరాలను పక్కన పెడితే బుద్దా వెంకన్న ఫైర్ అవ్వడం వెనక చినబాబు, పెదబాబు ఉన్నారన్న అనుమానాలు అందరిలోనూ ఉన్నాయి.బుద్దా వెంకన్న ఎప్పుడూ పార్టీ లైన్ దాటరు. అధికారంలో ఉన్నప్పుడు కాని, లేనప్పుడు కాని అధినాయకత్వానికి నమ్మిన బంటుగా వ్యవహరిస్తారు. ఎందుకంటే ఇరవైఏళ్లుగా విజయవాడలో టీడీపీ జెండా పట్టుకుని తిరిగిన తనకు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో బుద్దా వెంకన్నకు మరింత భక్తి పెరిగింది. పైగా బుద్దా వెంకన్న కుమారుడు చంద్రబాబు తనయుడు నారా లోకేష్ తో సన్నిహితంగా ఉంటారు.బుద్దా వెంకన్న నిజానికి ఒక వార్డు స్థాయికి పరిమితమైన నేత. అయినా చంద్రబాబు బుద్దా వెంకన్నలో ఉన్న ఫైర్ ను గుర్తించి ఎమ్మెల్సీని చేశారు. అటువంటి బుద్దా వెంకన్న ఎంపీ కేశినేని నానిని చెప్పుతో కొడతానన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారంటే పెద్దల అండదండలు లేవని ఖచ్చితంగా చెప్పలేం. అదీ మున్సిపల్ ఎన్నికలు జరిగే వేళ ఈ కామెంట్స్ కావాలనే చేశారని, కేశినేని నానిని కంట్రోల్ లో పెట్టడానికే బుద్దా వెంకన్న ద్వారా నడిపించారన్న టాక్ వినిపిస్తుంది.అందుకే బుద్దా వెంకన్న అన్ని తీవ్ర వ్యాఖ్యలు చేసినా వెంటనే చంద్రబాబు జోక్యం చేసుకున్న వెంటనే వివాదం సద్దుమణిగినట్లు కన్పించింది. అయితే ఇది తాత్కాలిక మేనని అంటున్నారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలు పూర్తయిన వెంటనే మరోసారి వివాదం తలెత్తే అవకాశముంది. కేశినేని నాని కూడా తన కూతురు మేయర్ గా ఎన్నిక అవ్వడం కోసమే మౌనంగా ఉన్నారంటున్నారు. ఎన్నికల తర్వాత బెజవాడ టీడీపీ లో మరిన్ని రక్తికట్టే సన్నివేశాలు చూస్తామన్నది వాస్తవం.

# అందరి చూపు... తిరుపతి వైపే

తిరుపతి, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : తాజాగా పురపాలక ఎన్నికల్లో ఘనవిజయం సాధించి ఉత్సాహంలో ఉన్న వైసీపీ తిరుపతి లోక్సభ స్థానాన్నీ సునాయాసంగా గెలవగలమన్న ధీమాతో ఉంది. పార్టీ అధికారంలో ఉండటం, తిరుపతి లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ ఎమ్మెల్యేలే ఉండటం ఆ పార్టీకి కలిసొచ్చే అంశాలు. ఆర్థిక, అంగబలాలకు లోటు లేదు. ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసినప్పుడు వైసీపీ అభ్యర్థి గురుమూర్తి ఆయనకు ఫిజియోథెరపిస్టుగా పనిచేశారు. వ్యక్తిగత ప్రాచుర్యం కంటే ప్రభుత్వ పథకాలు, అధికార పార్టీకి ఉండే సహజమైన అనుకూలతలతో ఆయన విజయం ఖాయమన్న ధీమాలో వైసీపీ శ్రేణులున్నాయి.పురపాలక ఎన్నికల్లో ఆయిన ఓటమితో డీలాపడిన తెలుగుదేశం పార్టీ తిరుపతి లోక్‌సభ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వడంద్వారా సత్తా చాటాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికలు కొంత ప్రాంతానికే పరిమితమవడంవల్ల ప్రలోభాలు, ఒత్తిళ్లు పనిచేస్తాయని, లోక్‌సభ నియోజకవర్గ పరిధి చాలా ఎక్కువ కాబట్టి అధికార పార్టీ నిర్బంధాలు, ప్రలోభాల ప్రభావం ఓటర్లపై ఉండదని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. తెలుగుదేశం బలమెంత ఉంటుందో ఈ ఎన్నికల్లో అందుకే చాటాలనే కృతనిశ్చయంతో తమ పార్టీ ఉందని, పనబాక లక్ష్మిని గెలిపించుకొని తమబలం నిరూపించుకుంటామని పార్టీ శ్రేణులు అంటున్నాయి.జాతీయపార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. తిరుపతి ఆధ్యాత్మిక నగరం కావడం, స్థానికంగా ఉండే సామాజిక సమీకరణాలు, జనసేన పార్టీతో పొత్తు తమకు కలిసివస్తాయని బీజేపీ భావిస్తోంది. హిందూ ఓటర్లను ఏకీకృతంచేస్తే తమ అభ్యర్థి దాసరి శ్రీనివాసులుకానీ, మరొకరుకానీ సునాయాసమైన గెలుపు సాధించవచ్చునేది ఆ పార్టీ నేతల ఆలోచన. ఇక కాంగ్రెస్ తరపున అభ్యర్థి ఎవరన్నది తేలకపోయినా సుదీర్ఘకాలం ఇక్కడి నుంచి ఆ పార్టీకి తరపున ప్రాతినిధ్యం వహించిన చింతామోహన్ కొద్దిరోజులుగా నియోజకవర్గ పరిధిలో పర్యటిస్తున్నారు. తన హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. జాతీయ స్థాయి పార్టీగా తమకు ఆదరణ ఉంటుందని ఆయన భావిస్తున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ: ఆదిరెడ్డి భవాని



రాజమండ్రి, ప్రజాపాలన ప్రతినిధి : ఎన్నికల్లో వైసీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి గెలుస్తుందని తెలుగుదేశం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ వ్యాఖ్యానించారు. శనివారం ఆదిరెడ్డి భవానీ మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రిలో కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజమండ్రి కార్పొరేషన్ ఎన్నికల్లో నాలుగోసారి టీడీపీని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాజమండ్రి మేయర్ స్థానాన్ని గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇద్దామని ఆదిరెడ్డి భవాని పేర్కొన్నారు.

# వంశీకృష్ణ.. దురదృష్టవంతుడు



విశాఖపట్టణం, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : అవును. అవకాశాలు రావాలంటే ఆవ గింజ అయినా అదృష్టం ఉండాలి. లేకపోతే ఏళ్లకు ఏళ్లు పడిగాపులు కాసినా ఫలితం మాత్రం ఉండదు. ఇపుడు విశాఖలో ఈ విషయంలో ఒకరి గురించి గట్టిగానే చెప్పుకుంటున్నారు. ఆయనే వైసీపీ సీనియర్ నేత వంశీ క్రిష్ణ శ్రీనివాస్. చిరంజీవి అభిమానిగా ఉంటూ విశాఖలో సేవా కార్యక్రమాలు చేసుకునే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ అదే చిరంజీవి రాజకీయాల్లోకి వచ్చాడని తెలిసి తానూ ప్రజారాజ్యంలో చేరిపోయారు. అలా రాజకీయాన్ని వంటబట్టించుకున్న వంశీ 2009 ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి ఆ పార్టీ నుంచి పోటీ చేసి జస్ట్ మూడు వేల తేడాతో ఓడిపోయారు.అలా మొదటి సారి లక్ రివర్స్ అయినా మొక్కవోని దీక్షతో వంశీ క్రిష్ణ శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆయన వైసీపీలో చేరి 2014 ఎన్నికల్లో మళ్ళీ తూర్పు నుంచి పోటీ చేశారు. అయినా ఓటమి పాలు అయ్యారు. 2019 ఎన్నికల వేళ ఆయనకు టికెట్ దక్కలేదు. దానికి బదులుగా జీవీఎంసీ మేయర్ పదవి ఇస్తామని నాడు హై కమాండ్ హామీ ఇచ్చింది. తీరా ఇపుడు జీవీఎంసీ ఎన్నికలు అయ్యాయి. కార్పోరేటర్ గా వంశీ క్రిష్ణ శ్రీనివాస్ గెలిచారు. కానీ మేయర్ సీటు మాత్రం ఆయనకు దక్కకుండా పోయింది. చివరి నిముషంలో మారిన పరిణామాల నేపధ్యంలో వంశీకి కాకుండా అనూహ్యంగా 11వ వార్డుకు చెందిన మహిళా కార్పొరేటర్ గొలగాని వెంకట హరి కుమారిని తెచ్చి ప్రమాణం చేయించారు.దీనితో వంశీ క్రిష్ణ శ్రీనివాస్ పన్నెండేళ్ల రాజకీయానికి ఫుల్ స్టాప్ పడ్డట్టేనా అన్న చర్చ అయితే సాగుతోంది. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకుడు మేయర్ సీటు కోసమే కార్పోరేటర్ గా బరిలోకి దిగాడు. ఇపుడు మేయర్ పదవి దక్కలేదు. వట్టి కార్పొరేటర్ గా కాలం వెళ్లదీయడం కంటే దారుణం మరోటి లేదు. ఒకవేళ కొనసాగినా 2024 నాటికి విశాఖ తూర్పు ఎమ్మెల్యే సీటు వస్తుంది అన్న నమ్మకం లేదు అది ఇప్పటికే 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అక్రమాని విజయనిర్మలకు ఆ సీటు రిజర్వ్ అయింది. దాంతో దారులు అన్నీ మూసుకుపోయాయి. మరి వంశీ క్రిష్ణ శ్రీనివాస్ కార్పొరేటర్ గానే తన రాజకీయానికి ముగింపు పలుకుతారా అన్నదే చర్చ.అయితే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ కి మేయర్ పదవి ఇస్తామని చెప్పి వైసీపీ హై కమాండ్ హ్యాండ్ ఇచ్చింది అన్న మాటను ఆయన అనుచరులు అంటున్నారు. కానీ హామీ ఇచ్చినా ఆయన 2019 ఎన్నికల్లో సరిగ్గా పనిచేయకపోవడం వల్లనే తూర్పులో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి అని వైసీపీ హై కమాండ్ అనుమానిస్తోంది. పైగా ఆయనకు మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ తో పాటు, టీడీపీ నేతలతో సంబంధాలు ఉన్నాయని కూడా అనుమానాలు కూడా ఉన్నాయట. ఇవన్నీ కలిసే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ని పెద్ద పదవి నుంచి దూరం చేశాయని అంటున్నారు. మొత్తానికి వంశీ క్రిష్ణ శ్రీనివాస్ రాజకీయం ఇలా కావడానికి ఆయన చేసుకున్నదే ఎక్కువగా ఉందని కూడా అంటున్నారు.

# చిరునవ్వుతో డాక్టర్!



తిరుపతి, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : తిరుపతి పార్లమెంటు నియోజవర్గం ఉప ఎన్నికల్లో వైసీపీ తన అభ్యర్థిగా డాక్టర్ గురుమూర్తిని ప్రకటించింది. ఇప్పుడు గురుమూర్తి పేరు ట్రెండింగ్ లో ఉంది. ఎవరీ గురుమూర్తి? ఎందుకు జగన్ ఆయనకు అంత పెద్ద పదవిని కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు? అన్నది పార్టీలోని కిందిస్థాయి నాయకత్వంలోనూ చర్చ జరుగుతోంది. గురుమూర్తి ఈ ఎన్నికల్లో విజయం సాధించడం నామమాత్రమేమనని వైసీపీ నేతలు భావిస్తున్న సమయంలో ఆయనపై ప్రత్యేక కథనం.డాక్టర్ గురుమూర్తి మృదు స్వభావి. ఎవరైనా మాట్లాడితేనే బదులిస్తారు. ఎప్పుడూ చిరునవ్వుతోనే ఉంటారు. డాక్టర్ గురుమూర్తి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలోని మన్న సముద్రం గ్రామంలో జన్మించారు. ఆయన సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ పెద్దగా చదువుకోక పోయినా గురుమూర్తిని మాత్రం డాక్టర్ ను చేశారు. గురుమూర్తి బ్యాచిలర్ ఇన్ ఫిజియో థెరపీని పూర్తి చేశారు. ఫిజియో థెరపిస్టుగా గురుమూర్తికి మంచి పేరుంది.తొలి నుంచి డాక్టర్ గురుమూర్తి కాంగ్రెస్ అభిమానిగా ఉండేవారు. 2006 నుంచి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సంబంధాలను కొనసాగించారు. ఏపీ స్టేట్ ఫిజియోథెరపీ కౌన్సిల్ ను ఏర్పాటు చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనేకసార్లు కలిశారు. ఆయనతో జరిపిన చర్చల ద్వారా గురుమూర్తి వైఎస్ కు వీరాభిమానిగా మారిపోయారు. అనంతరం వైఎస్ జగన్ నాయకత్వం వల్ల ఆకర్షితులయ్యారు. అయితే ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పరిచయం అయింది వైసీపీ అధినేత జగన్ పాదయాత్ర సమయంలోనే?. జగన్ పాదయాత్ర చేస్తున్నప్పుడు గురుమూర్తి వ్యవహరించారు. ఆయనకు ఫిజియోథెరపిస్టుగా జగన్ పాదయాత్ర నిరాటంకంగా ముగియడానికి వరోక్షంగా గురుమూర్తి ఉపయోగపడ్డారు. అయితే జగన్ అధికారంలోకి రాగానే ఆయనకు ఏదో ఒకపదవి ఇవ్వాలని నిర్ణయించారు. కానీ అనుకోకుండా తిరుపతి ఎంపీ స్థానం ఖాళీ కావడంతో గురుమూర్తి ని జగన్ తన పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. చిన్న వయసులో పెద్ద పదవిని చేపట్టేందుకు గురుమూర్తి రెడీ అయిపోతున్నారు.

# కల్పలత గ్రాండ్ విక్టరీ వెనుక



గుంటూరు, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా-గుంటూరు జిల్లాల టీచర్ ఎమ్మెల్సీగా కల్పలత రెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బొడ్డు నాగేశ్వరరావుపై కల్పలత రెడ్డి గెలుపొందారు. ఈ విషయం పెద్ద సంచలనం అయ్యింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో పోటీ బొడ్డు నాగేశ్వరరావుకు సిట్టింగ్ ఎమ్మెల్సీ ఏఎస్. రామకృష్ణకు మధ్య ఉంటుందని అందరూ అనుకున్నారు. అయితే అంచనాలు తల్లకిందులు చేస్తూ కల్పలత ఘనవిజయం సాధించారు. ఎన్నికలకు ముందు వరకు అసలు ఆమె పేరే పెద్దగా వినిపించలేదు. అలాంటిది కల్పలత అనూహ్య విజయం ఎలా సాధ్యమైందన్నది ఆసక్తికరమే. పరోక్షంగా కల్పలతకు వైసీపీ ప్రజాప్రతినిధులు రెండు జిల్లాల్లో బాగా సహకరించారు అన్నది వాస్తవం. అందుకోసం వారు పలు ఉపాధ్యాయ సంఘాలపై తీవ్రమైన ఒత్తిడి చేశారు. కల్పలత ఈ ప్రాంతానికి పూర్తిగా నాన్ లోకల్. ఈ విజయంలో చాలా స్పెషాలిటీ ఉందనే చెప్పాలి. రాజకీయ చైతన్యానికి మారు పేరుగా ఉన్న ఈ రెండు జిల్లాల్లో గ్రాడ్యుయేట్స్, టీచర్స్ నియోజకవర్గాలకు ఇప్పటి వరకు విద్యావేత్తలే ఎక్కువగా ఎన్నికవుతూ వస్తున్నారు. బొడ్డు నాగేశ్వరరావు, ఏఎస్. రామకృష్ణ, లక్ష్మణ్‌రావు లాంటి విద్యావేత్తలు విజయాలు సాధిస్తున్నారు. అయితే అనంతపురం జిల్లాలోని కదిరి నియోజకవర్గానికి చెందిన కల్పలత ఈ సారి ఇక్కడ పోటీ చేసిన మహామహులను ఓడించి మరీ విజయం సాధించారు. కల్పలతా రెడ్డిది రాజకీయ కుటుంబం. ఆమె ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి సతీమణి.కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం బండ్లపల్లి వీరి స్వస్థలం. కల్పలత తండ్రి గతంలో టీడీపీ హయాంలో జడ్పీ వైస్ చైర్మన్‌గా కూడా పనిచేశారు. జగన్‌తో దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆమె గత ఎన్నికలకు ముందే కదిరి వైసీపీ టికెట్ కూడా ఆశించారు. జగన్ సైతం ఒకానొక దశలో ఇవ్వాలని అనుకున్నారు కూడా. అయితే అప్పుడు అనంతపురం జిల్లా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే సిద్దారెడ్డి వైపు మొగ్గు చూపడంతో కల్పలత ఆశలు నెరవేరలేదు.ఇక ఇప్పుడు వైసీపీ మద్దతుతోనే ఎమ్మెల్సీ అయ్యారు. ఆమె టీచర్ కూడా కాదు? అయినా ఉపాధ్యాయ సంఘాలు, అధికార పార్టీ మద్దతుతో కల్పలత ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించారు. ఆమె ఏకంగా యూటీఎఫ్ నుంచి పోటీ చేసిన బొడ్డు నాగేశ్వరరావు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, ఎన్డీయే నుంచి పి.మల్లిఖార్జునరావు ముగ్గురిని ఢీ కొట్టి మరీ గెలిచారు. గెలుపు గెలుపే అయినా ఆమె విజయం వెనక ధనప్రవాహం కూడా బాగా పనిచేసిందని భోగట్టా ?

# మళ్లీ విశాఖలో వివాదం

విశాఖపట్నం, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ ఒక్కరూ ఎంతో ఉత్కంటగా చూసిన విశాఖ మేయర్ పదవి విషయంలో వైసీపీ అనుకున్నది సాధించింది. తన లక్ష్యాన్ని చేరుకుంది? ఇక ఇదిలా ఉంటే ఇప్పుడు ఒక వివాదం ఇబ్బంది పెట్టారు. మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి ప్రెస్ మీట్ నిర్వహించిన విశాఖ మేయర్ హరి వెంకట కుమారి వివాదంలో చిక్కుకున్నారు. మేయర్ ఛైర్ పక్కనే కూర్చున్న మేయర్ భర్త శ్రీనివాస్ కాస్త ఎక్కువ జోక్యం చేసుకున్నారు.జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ మేయర్ పదవి ఇచ్చిన సీఎం జగన్,విజయ సాయిరెడ్డి, వైసీపీ నేతలకు కృతజ్ఞతలు చెప్పారు. పరిపాలన రాజధాని కి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాను అని హామీ ఇచ్చారు. వారానికి ఒకసారి డయల్ యువర్ మేయర్..వార్డుల్లో పర్యటన చేస్తాం అని తెలిపారు. నగరంలో మంచినీటి సమస్యతో పాటు అన్ని సమస్యలు పరిష్కరిస్తాము అని పేర్కొన్నారు.జివిఎంసి లో ప్రాజెక్టులు త్వరిత గతిన పూర్తి చేస్తాము అని చెప్పారు. విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులు ఇవ్వలేపోయారు మేయర్. మేయర్ తరపున భర్త శ్రీనివాస్ సమాధానాలు చెప్పడం పై పలు విమర్శలు వచ్చాయి. కీలక ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మేయర్ నీళ్లు నమిలారు.

# మహిళా నేతల వాయిస్..ఆగిపోయిందే

గుంటూరు, మార్చి 20, (ప్రజాపాలన ప్రతినిధి) : జగన్ పదవులు ఇస్తారు కాని పెద్దగా పట్టించుకోరు. అధికారంలో లేనప్పుడు పార్టీకి బాగా ఉపయోగపడిన ఈ మహిళానేతలిద్దరూ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. వారు లక్ష్మీపార్వతి, వాసిరెడ్డి పద్మ. ఈ ఇద్దరు నేతలు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బలమైన వాయిస్ ను వినిపించారు. ఇద్దరూ దాదాపు రోజూ మీడియా సమావేశాలను ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీపై దుమ్మెత్తి పోసేవారు. జగన్ కు ఎన్నికల సమయంలో ఈ ఇద్దరూ బాగా ఉపయోగపడ్డారు. జగన్ అధికారంలోకి రాగానే వాసిరెడ్డి పద్మకు మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ పదవి ఇచ్చారు. కేబినెట్ ర్యాంకు ఉన్న పదవి కావడంతో వాసిరెడ్డి పద్మ కూడా తొలుత ఖుషీ అయ్యారు. అయితే గత ఇరవై నెలల నుంచి వాసిరెడ్డి పద్మ వాయిస్ తక్కువగానే వినిపిస్తుంది. ఇందుకు కారణం తాను ముఖ్యమైన పోస్టులో ఉన్నానని చెప్పడం కారణం బయటకు చెప్పేదే. మహిళ సమస్యలపై ప్రత్యర్థి పార్టీ చేస్తున్న విమర్శలకు కూడా వాసిరెడ్డి పద్మ స్పందించడం లేదు.వాసిరెడ్డి పద్మ గతంలో పార్టీ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు. ఇక లక్ష్మీపార్వతి కూడా ఎన్నికలకు ముందు చంద్రబాబుపై మాటల తూటాలు పేల్చేవారు. సరే ఆమె చెప్పింది జనంలో ఎంతగా వెళ్లింది అన్న విషయం పక్కన పెడితే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. జగన్ అధికారంలోకి రాగానే లక్ష్మీపార్వతికి తెలుగు అకాడమీ ఛైర్ పర్సన్ పదవి ఇచ్చారు. కేబినెట్ ర్యాంకు పదవి కావడంతో లక్ష్మీ పార్వతి కూడా హ్యాపీగానే ఫీలయ్యారు.ఎందుకంటే ఇంతకు మించి ఈ ఇద్దరు మహిళ నేతలు పెద్ద పదవులు ఆశించే అవకాశం లేదు. జగన్ పదవులు ఇచ్చినా పార్టీని ప్రత్యర్థులు విమర్శించినప్పుడు తమ వాయిస్‌ను వినిపించాలి. కానీ పదవులు అందుకున్న తర్వాత వీరిద్దరూ మౌనంగా ఉండటంపై పార్టీలో సర్వత్రా చర్చ జరుగుతోంది. అయితే ఏది మాట్లాడితే ఎలాంటి ఆదేశం సీఎంవో నుంచి వస్తుందోనన్న ఆందోళనతోనే వీరు మౌనంగా ఉండటమే ఉత్తమమనుకుంటున్నారన్నది కూడా వాస్తవం. మొత్తం మీద ఇద్దరు మహిళ నేతల వాయిస్ వినిపించకపోవ డం పార్టీకి మైనస్ అనే చెప్పాలి.

# కొత్త కరోనా మార్గదర్శకాలు.. కరోనా టెస్టు వద్దంటే చిక్కుల్లో పడ్డట్టే..

ముంబై, ప్రజాపాలన ప్రతినిధి : మహారాష్ట్ర రాజధాని ముంబైలో కరోనా కలకలం కొనసాగుతున్న నేపథ్యంలో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జనసమూహం అధికంగా ఉండే ప్రాంతాల్లోనూ ర్యాపిడ్ కరోనా టెస్టులు చేసేందుకు నిర్ణయించింది. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌లో ఈ టెస్టులు చేపట్టనుంది. ఇందుకోసం అధికారులు..వివిధ సమయంలో అక్కడున్న ప్రజల్లో కొందరిని అప్పటికప్పుడు ఎంపిక చేసి..కరోనా టెస్టులు నిర్వహిస్తారు. దీనికి ఎటువంటి ప్రాతిపదిక లేకుండా ర్యాండమ్‌గా ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. అంతేకాకుండా.. పరీక్షలు చేయించుకునేవారి నుంచి ఎలాంటి అనుమతులు అడగాల్సిన అవసరం లేదని, అధికారులు తీసోకవాల్సిన అవసరం ఉండదని కార్పొరేషన్ స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ప్రజలు ఈ టెస్టులను తిరస్కరించకూడదని కూడా స్పష్టం చేసింది. కరోనా పరీక్ష చేయించుకునేందుకు నిరాకరిస్తున్న వారిపై ఎపిడెమిక్ యాక్ట్ 1897కింద చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది.




# ‘సోనుసూద్’కు స్పైస్ జెట్ వారి అరుదైన గౌరవం సెల్యూట్ అంటూ..!




ఇండియన్ యాక్టర్ సోనూసూద్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇటు సౌత్ అటు ఉత్తరాది ప్రేక్షకులకు సోను బాగా సుపరిచితుడు. కానీ ఎన్నో ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉంటున్న సోను.. 2020 లాక్డౌన్ సమయంలో తనలోని మానవతా వాదిని బయటికి తెచ్చాడు. అంటే అతనిలోని గొప్ప ప్రజాసేవకుడు బయటికి వచ్చాడు. ఇప్పుడు సోనూసూద్ సినీప్రయాణం 2020కి ముందు తర్వాతే అని చెప్పుకోవాలి. ఎందుకంటే లాక్డౌన్ లో సోను చేసిన సేవలు దేశంలో ఎవరూ చేయలేదు. సినిమాల్లో సోను విలన్ రోల్స్ చూసి బయపడిన ప్రేక్షకులు ఇప్పుడు పూలు పరిచి నీరాజనాలు పలుకుతున్నారు. అతను జనాలకు చేసిన సేవలు అలాంటివి మరి. దేశంలో రోడ్డు పక్కన నిలిచిపోయిన పేదల దగ్గర నుండి విదేశాల్లో చిక్కుకుపోయిన ఎన్నో వేలమందిని సోను రక్షించాడు. అందరికి తిండి గుడ్డ ఆశ్రయాలు ఏర్పాటు చేసాడు. ఆపదలో అందరికి అపద్భాందవుడుగా మారాడు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సోనును కొనియాడుతున్నాయి. తాజాగా సోనుకు అరుదైన గౌరవం దక్కింది. స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ కు చెందిన బోయింగ్ 737 పై సోనూసూద్ పిక్చర్ వేశారు ఆ యాజమాన్యం. సోను చేసిన ఎన్నో సేవలకు.. అలాగే లాక్డౌన్ సమయంలో దేశవ్యాప్తంగా విమానసేవలు నిలిచిపోగా.. సోను స్పైస్ జెట్ వారు కలిసి విదేశాల్లో ఉండిపోయిన ఇండియన్ లను వారి కుటుంబాలకు చేర్చారు. సోనుతో అల్లుకున్న ఎన్నో అద్భుతమైన అభిమానాన్ని ఈ విధంగా చాటు కున్నారు స్పైస్ జెట్ యాజమాన్యం. ‘సెల్యూట్ టు సేవియర్ సోనూ సూద్’ అంటూ బోయింగ్ పై రాసుకొచ్చారు. సోను సేవలకు కృతజ్ఞతగా ఇలా చేసినట్లు వారు చెప్పుకొచ్చారు. ఇకముందు కూడా ఇలాగే సోనుతో వారితో అనుబంధం కొనసాగాలని వారు కోరుకున్నారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.


# కాజల్‌తో చిరు రొమాన్స్ ఈసారి ఏమంటారో?!

మెగాస్టార్ చిరంజీవి సరసన -ఖైదీనంబర్ 150 లో కాజల్ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. అసలు తండ్రి వయసు హీరోతో కాజల్ రొమాన్స్ చేస్తుందా? అంటూ పెదవి విరిచేశారు. వినాయక్ సెలక్షన్ చూశాక.. ఆ ఎంపిక ఏమిటో అని కూడా పెదవి విరిచేశారు. కట్ చేస్తే సినిమా రిలీజైంది. బ్లాక్ బస్టర్ కొట్టింది. ఆ మూవీలో కాజల్ తో చిరు రొమాన్స్ వర్కవుటైంది. అయితే తెరపై ఎక్కడా ఆ ఇద్దరి మధ్యా సన్నివేశాల్లో అసభ్యత అన్నదే కనిపించదు. ఇప్పుడు మరోసారి కాజల్‌తో చిరు రొమాన్స్ చేస్తున్నారు. కొరటాల తెరకెక్కిస్తున్న ఆచార్యలో కాజల్ తో చిరు రొమాన్స్ ఎలా ఉండబోతోంది? అన్న చర్చ మొదలైంది అభిమానుల్లో. కేవలం రొమాంటిక్ సీన్స్ మాత్రమే పెండింగులో ఉన్నాయని తెలుస్తోంది. ఇంతకుముందే మారేడుమిల్లి అడవుల్లో చరణ్ - పూజా హెగ్డే.. చరణ్ - చిరులపై కీలక సన్నివేశాల చిత్రీకరణను పూర్తి చేసారు. ఆ తర్వాత ఖమ్మంలోని బొగ్గు గనుల్లో రామ్ చరణ్- చిరుపై కొన్ని యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించారని సమాచారం. ప్రస్తుతం చిరు-కాజల్ జోడీపై రొమాంటిక్ సీన్స్ పెండింగ్ అని తెలిసింది. తాజా షెడ్యూల్ కోసం కాజల్ మరోసారి ఆచార్య సెట్లో జాయిన వుతున్నారు. ఈ విషయాన్ని కాజల్ స్వయంగా తెలిపారు. నాకు ఎంతో ఇష్టమైన హీరోతో షూటింగ్ చేస్తున్నాను. అది ఎవరో కనిపెట్టండి! అంటూ కాజల్ ఓ ఫోటోని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. చేతికి ఎర్రకం డువా.. ఆ గొలుసులు చూడగానే మెగాస్టార్ ఆచార్య లుక్ ఇదని అర్థ మవుతోంది. డీసెంట్ రొమాన్స్ తో చిరు-కాజల్ జంట మరోసారి ఆడియెన్ని ఒప్పించాల్సి ఉం టుంది.




# స్టార్ హీరోయిన్‌కు ఉచిత సలహాలు ఎవరిచ్చారంటే..??

ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో ముంబై బ్యూటీ పూజాహెగ్డే హవా మాములుగా లేదు. తెలుగులో వరుసగా భారీ సినిమాలతో బిజీ బిజీగా మారింది. అరవిందసమేత గడ్డలకొండ గణేష్ మహర్షి లాంటి సూపర్ హిట్స్ తర్వాత గతేడాది త్రివిక్రమ్ దర్శకత్వంలో ‘అల వైకుంఠపురంలో’ సినిమాతో ఇండస్ట్రీ హిట్ అందుకుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో డార్లింగ్ ప్రభాస్ తో రాధేశ్యామ్ అక్కినేని అఖిల్ తో ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలను ఫినిష్ చేసిందట పూజా. అయితే పూజ ఈ మధ్య ఏ సినిమాలో కనిపించినా హిట్టే అనే భావన కలిగించింది. అందుకే అమ్మడిని అంతా గోల్డెన్ హ్యాండ్ అంటూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇటీవలే మెగాస్టార్ ఆచార్య సినిమాలో కూడా నటించింది. ఈ సినిమాలో రాంచరణ్ జోడిగా నటించింది పూజా. ఆచార్య సినిమా మే 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలా ఉండగా.. పూజా తాజాగా తన తమ్ముడికి సంబంధించిన ఓ క్రేజీ ఇన్సిడెంట్ షేర్ చేసుకుంది. క్యారెవన్ లో ఆమె తమ్ముడు రిషబ్ హెగ్డే.. ఇటీవలే పట్టాపొందిన ఆర్థోపెడిషియన్ ఎలా ఎక్సర్సైజ్ చేయాలో ఉచిత సలహాలు ఇస్తున్నాడు.. అంటూ వీడియో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పూజా నటించిన రాధేశ్యామ్ సినిమా జులై 30న రిలీజ్ కానుంది. ఇవేగాక బాలీవుడ్ స్టార్ హీరో రన్వీర్ సింగ్ సరసన ‘సర్కస్’ కండలవీరుడు సల్మాన్ ఖాన్ తో ‘కబీ ఈద్ కబీ దీవాలి’ సినిమాలు చేస్తోంది అమ్మడు. వీటితో పాటు దళపతి సినిమాలో కూడా ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తుంది.




# మాస్ డైరెక్టర్‌తో రామ్ కొత్త సినిమా..!



టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని తదుపరి సినిమాల విషయంలో స్పీడ్ పెంచుతున్నట్లే అనిపిస్తుంది. ఎందుకంటే తమిళ డైరెక్టర్ లింగు స్వామితో సినిమా ఫిక్స్ అయినప్పుడే షూట్ లో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నాడు. వచ్చేనెలలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం చేయ నున్నారట. మాస్ కంటెంట్ తో తెరకెక్కనున్న ఈ సినిమాతో మాస్ హీరోగా పేరు తెచ్చుకోవాలని రామ్ తెగట్రై చేస్తున్నాడు. కొన్నేళ్లుగా రామ్ కమర్షియల్ హీరోగా సెటిల్ అవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్ నుండి మాస్ కథలకోసమే ఎదురుచూసి లింగుస్వామి కథను ఓకే చేసాడు రామ్. చివరగా చేసిన రెడ్ సినిమా కూడా మాస్ కంటెంట్ తోనే తెరకెక్కింది. ఎలాగోలా మొత్తానికి ఈ ఏడాది రెడ్ తో మోస్తారు హిట్ అందుకున్నాడు రామ్. ప్రస్తుతం లింగుస్వామి సినిమా కోసం తనను తను సిద్ధం చేసుకుంటున్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ పూర్తయినట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ సరసన హీరోయిన్ కృతిశెట్టి కన్ఫర్మ్ అయింది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మించనున్నాడు. ఇదిలా ఉండగా.. రామ్ మరో సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ సినిమా చేయనున్నాడట. ఇటీవలే బోయపాటి చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేసినట్లు ఇండస్ట్రీ టాక్. అసలే మాస్ ఫేమ్ కోసం రామ్ ఎదురుచూస్తున్నాడు. ఇలాంటి టైంలో బోయపాటితో సినిమా అంటే ఫ్యాన్స్ హ్యాపీ అవుతున్నారు. ప్రస్తుతం బోయపాటి బాలయ్యతో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా మేలో రిలీజ్ కాబోతుంది. ఆ సినిమా తర్వాత రామ్ సినిమా స్క్రిప్ట్ పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఈ సినిమాను బిబి3 ఫేమ్ మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తారని సమాచారం.

# సెల్ఫీలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న బన్నీభామ!





అయితే ప్రస్తుతం ఓవైపు తమిళ సినిమా సుల్తాన్ చేస్తూనే మరోవైపు మిషన్ మజ్ను షూటింగ్ లో పాల్గొంటుంది. రేపవలు కష్టపడుతుండటంతో రష్మిక ఖాళీ సమయంలో క్రేజీ పోస్టులు పెడుతూ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. తాజాగా అమ్మడు కళ్లు మూసుకొని.. వెరైటీ పోజులతో సెల్ఫీలు దిగింది. ఆ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ రష్మిక మందన క్రేజ్ మామూలుగా లేదు. ఈ కన్నడభామ ‘ఛలో’ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అవ్వడంతో తెలుగులో వరుస అవకాశాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఛలో తర్వాత గీతగోవిందం సినిమాతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. అప్పటినుండి మొన్నటి సరిలేరు నీకెవ్వరూ భీష్మ సినిమాల వరకు వరుస హిట్లు తన ఖాతాలో వేసుకుంది. ఇప్పటివరకు అన్నీ బబ్లీ క్యారెక్టర్స్ చేసిన రష్మిక.. త్వరలోనే పుష్ప సినిమాతో ఓ ఛాలెంజింగ్ క్యారెక్టర్లో కనిపించనుంది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ - డైరెక్టర్ సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ‘పుష్ప’ మూవీలో రష్మిక చిత్తూరు అమ్మాయిగా అలరించనుంది. పక్కా పల్లెటూరు అమ్మాయిగా అదే చిత్తూరు బాషా యాసలో పలకరించేందుకు రెడీ అవుతోంది. అయితే పుష్ప షూటింగ్ దశలో ఉండగానే రష్మిక పలు క్రేజీ ప్రాజెక్టులను లైన్ లో పెట్టేసింది. ప్రస్తుతం అమ్మడికి ఖాళీ టైం లేకుండా చేతినిండా సినిమాలున్నాయి. మరో ఏడాది వరకు షెడ్యూల్ బిజీ అయ్యేలా సినిమాలు క్యూలో పెట్టుకుంది. టాలీవుడ్ శాండల్ వుడ్ కోలీవుడ్ మాత్రమే కాకుండా త్వరలో అమ్మడు.. బాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టనుంది. బాలీవుడ్ యువహీరో సిద్దార్థ్ మల్హోత్రా డెబ్యూ డైరెక్టర్ శాంతను బాగ్చి కాంబోలో రానున్న ‘మిషన్ మజ్ను’ సినిమాతో రష్మిక బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.

# ఇటలీ అందాల నడుమ రాజసూయం



ప్రస్తుతం టాలీవుడ్‌లో అరడజను సినిమాలతో అనసూయ బిజీ. రంగమార్తాండ- థ్యాంక్ యూ బ్రదర్ చిత్రాలతో పాటు రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ఖిలాడీలోనూ అనసూయ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కోసం అనసూయ ఇటలీలో ఉన్నారు. అక్కడ సుందరమైన లొకేషన్లలో ఖిలాడీ చిత్రీకరణ సాగుతోంది. ఇక ఆన్ లొకేషన్ షూట్ గ్యాప్ లో ఇలా అనసూయ ఫోటోషూట్ లో పాల్గొన్నారు. ఇన్ స్టా వేదికగా ఈ స్పెషల్ వీడియోని షేర్ చేయగా క్షణాల్లో వైరల్ అయిపోయింది. ఈ ఫోటోషూట్ నేపథ్యంలో సఖి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ సఖియా చెలియా.. (హిందీ వెర్షన్) ప్లే అవుతోంది. అనసూ య అలా స్టైలిష్ గా వాక్ చేస్తూ వెళుతుండగా కెమెరా ఆ విజువల్స్ ని క్యాప్చర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాల్లో దూసుకెళుతోంది.



పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంతే రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3 చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI Act) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8 రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
14. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై పూలే, జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com